


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ఇద్దరు టీడీపీ నేతల మృతి**
**సీఎం చంద్రబాబు సంతాపం**
2

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..

# అందరికీ ధన్యవాదాలు!



- కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రముఖులకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది
- తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతా
- ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలి
- నాలుగోసారి సీఎంగా అవకాశం ఎవరికీ దక్కని అరుదైన గౌరవం
- తెలుగుజాతికి ఎప్పటికీ రుణపడి ఉంటా
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం
- కలిసి పనిచేస్తే తిరుగులేని విజయాలు సాధించగలం

2



## డీఎస్సీ వచ్చేసింది..

- మరో ఎన్నికల హామీ నిలబెట్టుకున్నామన్న మంత్రి లోకేష్
- దరఖాస్తు చేసుకునే విధానం వివరిస్తూ వీడియో విడుదల

3

## ఘనంగా సీఎం చంద్రబాబు వజ్రోత్సవ జన్మదిన వేడుకలు

- రాష్ట్రం, దేశ, విదేశాల్లో పలు కార్యక్రమాలు
- సోషల్ మీడియాలో హోరెత్తిన శుభాకాంక్షలు
- ప్రధాని మోదీ, 12 మంది సీఎంలు, 30 మంది కేంద్ర మంత్రుల ట్వీట్లు
- అనేక సేవా కార్యక్రమాలు, పూజలు, పుస్తక, పాట అవిష్కరణలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- కేక్ కటింగ్‌లతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ
- మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఆధ్వర్యంలో అట్టహాసంగా వేడుకలు

4



నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు
- ప్రధాని నరేంద్ర మోదీ

## నిరంతర విద్యార్థి సీఎం చంద్రబాబు

- శాసనసభను ఎలా వినియోగించుకోవాలో తెలిసిన ఏకైక నాయకుడు
- అసెంబ్లీలో ఆయన ప్రసంగాలు అందరికీ మార్గదర్శకాలు
- కొనియాడిన మంత్రి అచ్చెన్న
- అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగాలతో పుస్తకావిష్కరణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు



5

## మనుషుల్లో దేవుడు

- ప్రజల సేవ కోసమే పుట్టిన మహనీయుడు
- చంద్రబాబు ఒక వ్యక్తి కాదు..వ్యవస్థ
- అభివృద్ధి, సంక్షేమమే ఆయన ధ్యేయం
- ఆయన ఆశయసాధనకు కలిసి పనిచేద్దాం
- సీఎం పుట్టినరోజు వేడుకల్లో నేతల ఉద్ఘాటన
- పార్టీ కేంద్ర కార్యాలయంలో 75 కేజీల కేక్‌ను కట్ చేసి చంద్రన్నకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

6



## 'మన చంద్రన్న' బుక్, పాట విడుదల

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యక్రమం
- పుస్తక, పాట రచయితలు టీడీ జనార్ధన్, గుమ్మడి గోపాలకృష్ణకు అభినందనలు

7



## రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎం చంద్రబాబు నిరంతర తపన

- భవిష్యత్ కోసమే ఆయన ఆలోచనలు
- ఆయన నాయకత్వంలో పనిచేయటం గర్వకారణం
- ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనటం సంతోషకరం
- ఎన్ఆర్ఐ టీడీపీ - దుబాయ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

4

## క్రమశిక్షణకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న బాల్యమిత్రులు
- తిరుపతి ఎస్వీయూలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు
- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శాప్ చైర్మన్ రవినాయుడు
- సీఎం బాల్య, సహచర మిత్రులతో ఆత్మీయ సమావేశం
- సీబీఎన్‌తో తమ అనుభవాలను పంచుకున్న వైనం

8

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..

# అందరికీ ధన్యవాదాలు!



- కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రముఖులకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది
- తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతా
- ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది నా అభిమతం
- నాలుగోసారి సీఎంగా అవకాశం ఎవరికీ దక్కని అరుదైన గౌరవం
- తెలుగుజాతికి ఎప్పటికీ రుణపడి ఉంటా
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం
- కలిసి పనిచేస్తే తిరుగులేని విజయాలు సాధించగలం

అమరావతి (చైతన్యరథం): పుట్టినరోజు సందర్భంగా ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో తన మనసు ఉప్పొంగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆదివారం తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు, ఆయన అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం చేపట్టారు. ఈ నేపథ్యంలో యూరప్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు, ప్రముఖులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటి వరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు.

75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం, అపురూప అవకాశం.

మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపు లేకుండా పని చేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పని చేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను.

స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం.

సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్ధ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు.

ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పని చేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష.

ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయి చేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను.

నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ,విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు.. అందరికీ మరోసారి ధన్యవాదాలు" అంటూ ట్వీట్ చేశారు.

### జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు

## పని ఒత్తిళ్ల నుంచి ఆటవిడుపు

- సీఎం చంద్రాబాబు




అమరావతి (చైతన్యరథం): సమాచార సేకరణలో నిత్యం శ్రమిస్తూ... పని ఒత్తిడితో క్షణం తీరిక లేకుండా గడిపే మీడియా ప్రతినిధులు అమరావతి ప్రీమియర్ లీగ్ పేరుతో మూడు రోజుల పాటు క్రికెట్ ఆడుకుంటూ సరదాగా గడపడం సంతోషకరం అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వివిధ ఛానెళ్లల్లో, పత్రికల్లో, పలు విభాగాల్లో పని చేస్తున్న జర్నలిస్టు మిత్రులంతా 10 టీములుగా ఏర్పడి మూలపాడు క్రికెట్ స్టేడియంలో పోటీలు నిర్వహించుకోవడం మంచి పరిణామం అన్నారు. జర్నలిస్టు వర్గంలో ఐక్యతను పెంచేలా.... క్రీడా స్ఫూర్తిని చాటేలా జర్నలిస్టులంతా కలిసి ఆడటం కొనసాగించాలి. పోటీలను విజయవంతంగా నిర్వహించిన మీడియా ప్రతినిధులకు, భాగస్వాములైన జర్నలిస్టులకు ఈ పోటీలకు సహకారం అందించిన ఏపీఏకు అభినందనలు. రాజధానిలో మొదలైన జర్నలిస్టుల క్రీడా పోటీలు... జిల్లా, నియోజకవర్గ స్థాయికి విస్తరించాలని కోరుకుంటున్నానన్నారు.

### సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా

## టీటీడీ అన్నదానానికి భాష్యం రామకృష్ణ రూ.44 లక్షల విరాళం



తిరుమల (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అన్న ప్రసాదానికి భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షలు విరాళంగా అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఆదివారం ఒక రోజు అన్న ప్రసాద వితరణకు విరాళం ఇచ్చారు. ఆన్‌లైన్ విధానంలో టీటీడీకి డబ్బులు చెల్లించి చంద్రబాబు పేరు మీద ఒక రోజు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. వేంకటేశ్వర స్వామి దయతో చంద్రబాబుకు ఆయురారోగ్యాలు కలగాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని రామకృష్ణ ఆకాక్షించారు.



# క్రైస్తవ మతవిశ్వాసంలో పవిత్ర పుణ్యదినం ఈస్టర్

**- ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): లోక రక్షకుడైన ఏసుక్రీస్తు పునరుత్థానం పొందిన పవిత్ర ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. శిలువపై మరణించిన ఏసు పునరుత్థానం పొందిన ఈస్టర్ ఆదివారం.. క్రైస్తవుల మత విశ్వాసంలో ఒక పవిత్ర పుణ్య దినంగా మారింది. నూతన ఆశయాలతో జీవితాన్ని కొనసాగించాలనే నిగూఢ సందేశాన్ని ఈస్టర్ దినోత్సవం అందిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## క్రీస్తు పునరుత్థాన పవిత్ర దినం ఈస్టర్

**మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): క్రైస్తవ సోదరులకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజున అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. ప్రాణత్యాగం చేసిన క్రీస్తు మూడో రోజే సజీవుడై తిరిగొచ్చిన పవిత్ర దినం ఈస్టర్ ప్రతిఒక్కరి జీవితాల్లో ఆనందం తీసుకురావాలని ప్రార్థిస్తున్నానన్నారు.



## ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలి

**- సీఎం చంద్రబాబుకు గవర్నర్ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబుకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి కొనసాగాలని గవర్నర్ పేర్కొన్నారు.

## నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

***- ప్రధాని నరేంద్ర మోదీ***



ఢిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఆయన పని చేస్తున్నారు. ఏపీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబు పనితీరు ప్రశంసనీయం. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా" అని మోదీ తెలిపారు.

**అమిత్ షా శుభాకాంక్షలు**



సీఎం చంద్రబాబుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ప్రయత్నాలు ఏపీని పురోగతిలో కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నానని అమిత్ షా పేర్కొన్నారు.

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి..**



ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి.. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని చంద్రబాబుకు భగవంతుడివ్వాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## అలిపిరిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

తిరుపతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. అలిపిరి శ్రీ వేంకటేశ్వరస్వామి పాదాల వద్ద తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జి.నర్సింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ , మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ నాయకులతో కలిసి తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాప్ ఛైర్మన్ రవినాయుడు కొబ్బరికాయలు కొట్టి గోవిందనామస్మరణ చేస్తూ చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం చంద్రబాబు పేరుమీద ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.





## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

**- మరో ఎన్నికల హామీ నిలబెట్టుకున్నామన్న మంత్రి లోకేష్**

**- దరఖాస్తు చేసుకునే విధానం వివరిస్తూ వీడియో విడుదల**

అమరావతి (చైతన్యరథం): టీచర్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నవారికి శుభవార్త చెబుతూ ఆదివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ద్వారా మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రకటించారు.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతూ వీడియో..**

అభర్థులు సులభంగా దరఖాస్తు చేసుకునేలా వివరాలు తెలియజేస్తూ మంత్రి నారా లోకేష్ వీడియో విడుదల చేశారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అన్ని వివరాలు ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ, ఖజూఎంఎ.ఖజూఎటంం.ఱఅ లో పొందుపరిచామని చెప్పారు. అప్లై చేసుకోవాలని భావించే అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు సీబీటీ విధానంలో ఈ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మెగా డీఎస్సీ –2025 పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, నోటిఫికేషన్, హెల్ప్‌డెస్క్ వివరాలు సంబంధిత వెబ్‌సెట్‌లో అందుబాటులో ఉంటాయని లోకేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులందరికీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**డీఎస్సీ షెడ్యూల్**

- *ఏప్రిల్ 20– మే 15: ఆన్‌లైన్ ద్వారా ఫీజుల చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ*
- *మే 20 నుంచి: నమూనా పరీక్షలు*
- *మే 30 నుంచి: హాల్ టికెట్ల డౌన్లోడ్*
- *జూన్ 6 నుంచి జులై 6 వరకు: పరీక్షలు*
- *అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల*
- *తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ*
- *అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల*
- *ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటన*

# అనితర సాధ్యుడు చంద్రబాబు

**- డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనితర సాధ్యుడు చంద్రబాబుకు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్రం ఆర్థికంగా కుంగిపోయి.. అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై.. శాంతిభద్రతలు క్షీణించిపోయిన రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం.. నారా చంద్రబాబు నాయుడు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యమని అన్నారు. అటువంటి పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలని మరోసారి తెలిపారు. నాలుగో పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమని పవన్ కల్యాణ్ కొనియాడారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమన్నారు. వజ్రోత్సవ జన్మదిన శుభ సమయాన ఆయనకు సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని పవన్ అన్నారు.

# ఇద్దరు టీడీపీ నేతల మృతి

**- సీఎం చంద్రబాబు సంతాపం**

అమరావతి (చైతన్యరథం): ఇద్దరు టీడీపీ నేతలు గుండెపోటుతో మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. అనంతపురానికి చెందిన టీడీపీ నేత జాకీవుల్లా, కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన బోయ సురేంద్ర గుండెపోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. జాకీవుల్లా పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శిగా, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా సేవలందించారని గుర్తుచేసుకున్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా, ఆలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి బోయ సురేంద్ర కృషి చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. జాకీవుల్లా, సురేంద్ర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీఎం... వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు వజ్రోత్సవ జన్మదిన వేడుకలు

- రాష్ట్రం, దేశ, విదేశాల్లో పలు కార్యక్రమాలు
- సోషల్ మీడియాలో హోరెత్తిన శుభాకాంక్షలు
- ప్రధాని మోదీ, 12 మంది సీఎంలు, 30 మంది కేంద్ర మంత్రుల ట్వీట్లు
- అనేక సేవ కార్యక్రమాలు, పూజలు, పుస్తక, పాట అవిష్కరణలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- కేక్ కటింగ్ లతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ
- మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఆధ్వర్యంలో అట్టహాసంగా వేడుకలు



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంతో పాటు తెలంగాణ రాష్ట్ర కార్యాలయంతో సహా అన్ని నియోజకవర్గ, మండల, గ్రామ కార్యాలయాల్లో, దేశ విదేశాల్లో వజ్రోత్సవ జన్మదిన వేడుకను అట్టహాసంగా నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. తనకు శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ చంద్రబాబు ట్వీట్ చేశారు. కార్యకర్తలు, నేతలు, ప్రజల అభిమానంతో తన మనసు ఉప్పొంగిందని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు జాతి అభివృద్ధికి పునరంకితం అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వివిధ వర్గాల ప్రజలు, నేతలు అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో మారుమూల పల్లెల నుంచి దేశ విదేశాల వరకు గ్రాండ్‌గా చంద్రబాబు బర్త్ డే సెలబ్రేషన్స్ జరిగాయి. అటు క్షేత్ర స్థాయిలో....ఇటు సోషల్ మీడియాలో బర్త్ డే వేడుకలు, శుభాకాంక్షలు హోరెత్తాయి. చంద్రబాబుకు శుభాకాంక్షలు చెపుతూ ప్రధాని మోదీతో పాటు 12 మంది సీఎంలు, 30 మంది కేంద్ర మంత్రులు ట్వీట్ చేశారు. వీరితో పాటు సినీ, క్రీడా, వ్యాపార, సామాజిక రంగాలు చెందిన 100 మంది ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. #HBDLegendCBN, #HappyBirthdayCBN పేరుతో ఎక్స్‌లో చంద్రబాబు బర్త్ డే విషెస్ నేషనల్ ట్రెండ్ గా నిలిచాయి. చంద్రబాబు విజయాలను కీర్తిస్తూ... వీడియోలు, ఫోటోలు పెట్టి వేలాదిగా బర్త్ డే ట్వీట్లు చేశారు. మరోవైపు కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నేతలు, అభిమానులువివిధ నియోజకర్గాల్లో 1.50 లక్షల మందికి చంద్రబాబు బర్త్ డే సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీలో ఒక రోజు అన్న ప్రసాదానికి అయ్యే ఖర్చు రూ.44 లక్షలు చంద్రబాబు పేరున అందజేశారు. ఏపీ లోని అనేక ప్రాంతాలతో పాటు...తెలంగాణ రాష్ట్రంలోని పలు చోట్ల అట్టహాసంగా చంద్రబాబు 75 వ జన్మదిన సంబరాలు జరిగాయి.

మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టిడి జనార్దన్, మాజీ ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా నాయకులు కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన, అన్నదాన సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు, చంద్రబాబు అభిమానులు తరలివచ్చారు.

శ్రీకాకుళంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఢిల్లీలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, దుబాయిలో మంత్రి కొల్లు రవీంద్ర, గుంటూరులో మంత్రి అనగాని సత్యప్రసాద్, టంగుటూరులో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కర్నూలులో మంత్రి టీజీ భరత్, ఉయ్యూరులో మంత్రి వాసంశెట్టి శుభాష్, వినుకొండలో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, అనేక చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జుల ఆధ్వర్యంలో వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. అరసవిల్లిలో సీఎం చంద్రబాబు కుటుంబ గోత్రనామాల పేరుతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలను చేశారు. తిరుమలలో సీఎం చంద్రబాబు పేరిట భాష్యం విద్యాసంస్థలు ఒక్కరోజు అన్న వితరణ చేయడం అభినందనీయం.

అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగాలపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్, విక్రమ్ పూల రూపొందించిన పుస్తకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు, మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.

అలానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నాయకులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. 1.5 లక్షల మందికి అన్నదానం చేయడం విశేషం. హిందూ దేవాలయాలు, చర్చిలు, మసీదులలో తమ నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు ప్రార్థించారు. కొన్ని నియోజకవర్గాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు మరికొన్నిచోట్ల రోగులకు పళ్ళు పదార్థాలు అందించారు. ముఖ్యంగా తెలుగు యువత రక్తాన్ని దానం చేసి తమ నాయకుడిపై వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు. సామాజిక సేవలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నేడు మునిగిపోవడం హర్షణీయం.

## రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎం చంద్రబాబు నిరంతర తపన

- భవిష్యత్ కోసమే ఆయన ఆలోచనలు
- ఆయన నాయకత్వంలో పనిచేయటం గర్వకారణం
- ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనటం సంతోషకరం
- ఎన్ఆర్ఐ టీడీపీ - దుబాయ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



దుబాయ్ (చైతన్యరథం): రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించే చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఆన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ – దుబాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకల్లో ఆదివారం పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ దేశాలు దాటి వచ్చినా సొంత గడ్డకు ఏదైనా చేయాలని తపించే ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ఆధ్వర్యంలో వేడుకలు జరగటం మరింత సంతోషకరమన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి నాయకత్వంలో పనిచేస్తుండడం ఎంతో గర్వంగా ఉంది. నాలుగు దశాబ్దాల రాజకీయమంతా నీతి, నిజాయితీలతో నడిచారు. ప్రతి నాయకుడు ఇవాల్టి కోసం ఆలోచిస్తే చంద్రబాబు మాత్రం భవిష్యత్తు కోసం ఆలోచించారు. గతంలో విజన్ 2020 అయినా, తాజాగా ప్రకటించిన 2047 అయినా ఆయన దార్శనికతకు, విజన్‌కు నిదర్శనం. చంద్రబాబు ఆలోచనలు ప్రపంచానికంటే ముందు ఉంటాయనేందుకు జన్మభూమి, డ్వాక్రా లాంటి పథకాలు నిదర్శనం. అక్రమ కేసులో నన్ను అరెస్ట్ చేసినప్పుడు ఆయన మా కుటుంబానికి అండగా నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా ఐటీలో ఏపీ యువత ముందున్నారంటే కారణం చంద్రబాబే.

ఎన్ని కష్టాలు ఎదురైనా రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడుతున్న శ్రమ అనితర సాధ్యం. 2009 లో ఓడిపోయినప్పుడు, 2014లో గెలిచినప్పుడు ఆయన వెన్నంటే నిలబడి భుజం తట్టిన విధానం మర్చిపోలేను. అక్రమ కేసులో అరెస్టు చేసినప్పటికీ ఆయనలో ఆత్మస్థైర్యం ఇసుమంత కూడా చెక్కుచెదరలేదు. 2024 ఎన్నికల్లో ఎన్నారైలు పనిచేసిన విధానం అందరికీ ఆదర్శనీయం. వారి రుణం తీర్చలేనిది. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత భారీ మెజారిటీ కూటమికి దక్కిందంటే అది చంద్రబాబు నాయుడుపై ప్రజలకు ఉన్న నమ్మకం. గత ఐదేళ్ల పాలనలో వెంటిలేటర్ పై చేరిన రాష్ట్ర అభివృద్ధిని ఒక్కో మెట్టు ఎక్కిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబుది. పోలవరం పూర్తిచేయడం, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు చంద్రబాబు తపన మరో నాయకుడికి సాధ్యం కాదు. పీ 4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పేదరికం అనేది లేకుండా చేయాలని ప్రతిజ్ఞ తీసుకున్నారు. చంద్రబాబు విజన్‌కు ఎన్నారైలు కూడా తమ వంతు సహకారం అందించాలి. అభివృద్ధి మార్గంలో పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో ఎన్ఆర్ఐలు కూడా భాగస్వాములవ్వాలి. రాష్ట్రం కోసం తపించే చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ చారిత్రాత్మక నిర్ణయం

- మాది మాటల ప్రభుత్వం కాదు, చెప్పింది చేస్తాం
- మంత్రి నిమ్మల రామానయుడు స్పష్టీకరణ
- పాలకొల్లులో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్‌లో అభ్యర్థుల సంబరాలు
- కేక్ కట్‌చేసి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నిమ్మల




పాలకొల్లు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు కానుకగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 78 రోజులుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి మంత్రి రామానాయుడు డీఎస్సీ ఉచిత కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో శిక్షణ కేంద్రంలో అభ్యర్థులు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఈ వేడుకల్లో పాల్గొన్న మంత్రి రామానాయుడుకు తినిపించారు. అభ్యర్థులు ఒకరికొకరు తినిపించుకున్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ల కటౌట్లకు పాలాభిషేకం జరిపారు. ప్ల కార్డులు ప్రదర్శించి థాంక్యూ సీఎం థాంక్యూ అంటూ నినాదాలు చేశారు. దాదాపు రెండు నెలలకు పైగా డీఎస్సీ ఉచిత తరగతులు నిర్వహిస్తున్న మంత్రి రామానాయుడికి అభ్యర్థులందరూ మూకుమ్మడిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డీఎస్సీ అంటే చంద్రబాబు.. చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత చేసిన మొదటి తొలి 5 సంతకాల్లో డీఎస్సీ ఫైల్ ఒకటి అన్నారు. ఈ విద్యా సంవత్సరానికి ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో లక్ష ఎనభై వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వన్ క్లాస్, వన్ టీచర్ విధానంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం అయ్యేలా మంత్రి లోకేష్ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామానాయుడు చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వాన్ని మరోసారి నిరూపించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీలో మొదటి స్థానం సాధించి ఉపాధ్యాయ వృత్తిని సాధించిన మహాలక్ష్మి, నగేష్ లు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ వెలకట్టలేనిదని, ఎంత వెచ్చించిన ఇటువంటి కోచింగ్ ఎక్కడా దొరకదన్నారు. కృషి పట్టుదలతో చదివి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అభ్యర్థులు మాట్లాడుతూ పాలకొల్లులో మంత్రి రామానాయుడు డీఎస్సీ ఉచిత కోచింగ్ తరగతులను దాదాపు రెండు నెలలకు పైగా నిర్వహిస్తున్నారని, సుమారు వెయ్యి మందికి అవసరమైన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించారని తెలిపారు. శిక్షణ సమయంలో భోజనాలు, అల్పాహారం, బాదంపాలు వంటివి అందిస్తూ అన్ని సౌకర్యాలతో ఉత్తమ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన ఇప్పించడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. తమకు ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చినా రాకపోయినా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన రామానాయుడు పేరు చరిత్రలోనిలిచిపోతుందంటూ గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు, కోచింగ్ సెంటర్ ప్రిన్సిపల్ డి నాగలింగేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, జి వీరాస్వామి, పీతల శ్రీనివాస్, ముగ్గుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మనుషుల్లో దేవుడు

- ప్రజల సేవ కోసమే పుట్టిన మహనీయుడు
- చంద్రబాబు ఒక వ్యక్తి కాదు..వ్యవస్థ
- అభివృద్ధి, సంక్షేమమే ఆయన ధ్యేయం
- ఆయన ఆశయసాధనకు కలిసి పనిచేద్దాం
- సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో నేతల ఉద్ఘాటన
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం
- 75 వసంతాల సందర్భంగా 75 కేజీల కేక్‌ను కట్ చేసి చంద్రన్నకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

అమరావతి (చైతన్యరథం): మనుసుల్లో దేవుడు, ప్రజల సేవకోసమే పుట్టిన మహనీయుడు, పేదల బాంధవుడు, అభివృద్ధి ప్రదాత, స్వర్ణాంధ్ర స్వాప్నికుడు, నవ్యాంధ్ర రథసారథి, మన విజనరీ లీడర్ చంద్రన్న75వ పుట్టిన రోజు వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజును పురస్కరించుకొని కార్పొరేషన్ చైర్మెన్‌లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేష్‌లు ఏర్పాటు చేసిన 75 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి ప్రజలందరి ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..చంద్రబాబు నాయుడు ఒక వ్యక్తి కాదని ఆయన ఒక వ్యవస్థ అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమమే ఆయన ధ్యేయమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సాధికారతే



ఆయన లక్ష్యమని, అటువంటి గొప్ప నాయకుడి ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని కోరారు. పీ 4 సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లి సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉన్నతి కోసం రోజుకు కేవలం నాలుగు గంటలు నిద్రిస్తూ.. 20 గంటలు శ్రమిస్తున్న మహోన్నత వ్యక్తి మన చంద్రబాబు నాయుడన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఇటువంటి గొప్ప నేతకు తెలుగు ప్రజల ఆశీస్సులు ఉండి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలన్నారు. చంద్రబాబు అంకితభావం, దూరదృష్టి ఏపీని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తున్న విజనరీ లీడర్ చంద్రన్న అన్నారు.. నాడు విజన్ 2020 లక్ష్యంతో పని చేసి ఐటీకి హైదరాబాద్‌ను హబ్ గా మార్చారు. నేడు విజన్ 2047 తో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చడమే కాక.. జాతి గర్వపడేలా మనల్ని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. అనంతరం చంద్రన్న పాలనలో జరిగిన సంక్షేమం అభివృద్ధిపై ఏర్పాటు చేసిన బ్యానర్ల తిలకిస్తూ.. ఒక్కొక్కదాన్ని వివరిస్తూ నేతలు ముందుకు సాగారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్, టీడీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, ఏఎస్ రామకృష్ణ, కార్పొరేన్ ఛైర్మన్‌లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి గురుమూర్తి, గుమ్మడి గోపాలకృష్ణ, గొట్టిముక్కల రఘురామరాజు, హజ్ కమిటీ చైర్మెన్ హాజీ హసన్ బాషా, నేతలు ఏవీ రమణ, బుచ్చి రాంప్రసాద్, కోమటి జయరాం, వందనాదేవి, కోవెలమూడి రవీంద్ర, పాతర్ల రమేష్, రాజశేఖర్, ఎస్పీ సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజనరీ లీడర్ చంద్రబాబు

- రాష్ట్ర చరిత్ర రాస్తే సగం అధ్యాయాలు ఆయనవే
- మంత్రి నిమ్మల స్పష్టీకరణ
- పాలకొల్లులో ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు
- రక్తదాన శిబిరం, పేదలకు పలు సేవా కార్యక్రమాలు





పాలకొల్లు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు చరిత్ర రాస్తే సగానికి సగం చంద్రబాబు అధ్యాయాలు ఉంటాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని మంత్రి నిమ్మల కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు పేదలకు పలు సేవా కార్యక్రమాలను మంత్రి రామానాయుడు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజల తరపున చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 106వ రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు.

నిరుపేద మహిళలకు చీరలు, దివ్యాంగులకు బియ్యం, దుప్పట్లు వంటివి అందజేశారు. అందరికీ ఫ్రూటీ ప్యాకెట్లు పంచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో పని చేయడం మా అదృష్టం అన్నారు. చంద్రబాబు, వ్యక్తిత్వం, విలక్షణ శైలి, పాలనా అనుభవం గురించి చెప్పాలంటే పది పుస్తకాలు రాయొచ్చునన్నారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆయన అధిగమించని ఉన్నత శిఖరాలు గాని, దాటని మైలురాళ్ళు గాని లేవన్నారు. గవర్నెన్స్‌లో టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించిన తొలి నేతల్లో ఒకరుగా...ఈ గవర్నెన్స్‌కు మార్గదర్శకులన్నారు. చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బసకచర్ల పూర్తయి రాష్ట్రం కరువు రహిత రాష్ట్రంగా మారుతుందని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అన్ని విధాల గాడిలో పెడుతూ, ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న చంద్రబాబు అందరికీ ఆదర్శనీయులు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళుతూ సీఎం చంద్రబాబు మంచి పాలన అందిస్తున్నారన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం టిడిపి పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు, ఉనమట్ల ఖబర్ధి, బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కడలి గోపి, తులా రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, బొప్పన హరికిషోర్, పాలవలస తులసిరావు, పీతల శ్రీనివాస్, బిరుదు కోట శేఖర్, ధనాన్ని సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా సీఎం చంద్రబాబు పాలన

**- ముఖ్యమంత్రికి మంత్రి జనార్ధన్‌రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు**





బనగానపల్లె (చైతన్యరథం): గత పాలకుల విధ్వంస పాలనతో అనాథగా మారిన రాష్ట్రాన్ని, కూటమి ప్రభుత్వం లో తిరిగి గాడిలో పెట్టిన చంద్రబాబు పాలనను యావత్ దేశం ప్రశంసిస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసిన మంత్రి జనార్ధన్ రెడ్డి.. ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏరియా ఆస్పత్రిలోని మహిళల వార్డులో మంత్రి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 75 వసంతాలు పూర్తి చేసుకున్న చంద్రబాబుకి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అందించి, భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపే విధంగా శక్తినివ్వాలన్నారు. పోలవరం, అమరావతి రాజధానులకు తిరిగి పునరుత్తేజం తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడుదే. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేయడంతో నిరుద్యోగాన్ని పారద్రోలే విధంగా పరిశ్రమలు రాష్ట్రానికి పరిగెత్తుకొస్తున్నాయి. ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అధికారంలోకి రాగానే ఫింఛన్ రూ. 4 వేలకు పెంచాం. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఇప్పటికే దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ అందించాం. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తాం. దేశ రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వంతో చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని చెప్పడానికి గర్వంగా ఉంది. అటువంటి విజనరీ లీడర్ నాయకత్వంలో ఆర్ అండ్ బీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి, జిల్లాకు, నియోజకవర్గానికి సేవలు అందించడం చాలా సంతోషకరం. గతంలో ఆర్ అండ్ బీ శాఖ నిర్వీర్యమైతే, నేడు రాష్ట్రంలో రూ. 861 కోట్లతో గుంతల రహితంగా తీర్చిదిద్దాం. జాతీయ రహదారుల ద్వారా రాష్ట్రానికి రూ. వేల కోట్ల అభివృద్ధి పనులు తీసుకువస్తున్నాం. చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో.. నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జనార్ధన్‌రెడ్డి ఉద్ఘాటించారు.

చైతన్యరథం



# నిరంతర విద్యార్థి సీఎం చంద్రబాబు

- శాసనసభను ఎలా వినియోగించుకోవాలో తెలిసిన ఏకైక నాయకుడు
- అసెంబ్లీలో ఆయన ప్రసంగాలు అందరికీ మార్గదర్శకాలు
- కొనియాడిన మంత్రి అచ్చెన్నాయుడు
- ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు
- అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగాలతో పుస్తకావిష్కరణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): దార్శనికుడు చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా జరిగిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా 'స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు' పేరుతో ప్రచురించిన రెండు సంపుటాలను శాసనసభ కమిటీ హాల్‌లో ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని రచించిన మాజీ ఎమ్మెల్సీ టీ.డీ. జనార్దన్‌కి , సీనియర్ పాత్రికేయులు, రచయిత విక్రమ్ పూలకి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు.

1996 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2 దఫాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు అసెంబ్లీలో చేసిన ప్రసంగాల సమాహారంగా ఒక పుస్తకాన్ని, 2004 నుంచి 2014 మధ్య ఉమ్మడి ఏపీలో ప్రతిపక్ష నేతగా శాసనసభలో చేసిన ప్రసంగాలను మరో పుస్తకంగా రూపొందించడం హర్షణీయం అని పేర్కొన్నారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, ఆయన నేతృత్వంలో పనిచేయడం తన అదృష్టమని తెలిపారు. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆయన ఉన్న సభలో సభ్యుడిగా అవకాశం దక్కడం తన అదృష్టమని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, చట్టసభలను గౌరవించాలని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు.

శాసనసభ ఈ రాష్ట్రానికి ప్రధాన వేదిక, ఆ వేదికను ఎలా ఉపయోగించుకోవాలో తెలిసిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలకు సమాచారాన్ని తెలియజేయడానికి శాసనసభ ఏకైక మార్గమని పేర్కొన్నారు. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎన్నో బాధలు, అవమానాలు పడినా కూడా ఎక్కడ తగ్గకుండా పని చేశారని, నిరంతరం ప్రజలకోసం పని చేస్తున్న నాయకుడని మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు. ఈ ప్రయాణంలో ఎంతో గౌరవాన్ని కూడా సంపాదించుకున్నారని, అధికారం లేనప్పుడు కృంగిపోలేదు, అధికారం ఉన్నప్పుడు పొంగిపోని నాయకుడు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ఆయన ఒక రుషివర్యులు, ఈ ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగుజాతి కోసం పనిచేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. ఆయన వంటి అనుభవం కలిగిన నాయకుడి కింద పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చంద్రబాబు నిరంతర విద్యార్థి. అనునిత్యం ఒక విద్యార్థిలా నేర్చుకుంటూ, పని చేస్తారని అలాగే అందరితో పని చేయిచగల ఏకైక నాయకుడు చంద్రబాబు అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం సీనియర్ నేత పి. అశోక్ గజపతిరాజుకి, ఉపసభాపతి రఘురామకృష్ణరాజుకి, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి, సీనియర్ పాత్రికేయుడు వెంకట నారాయణకి, నాయకులకు, మీడియా మిత్రులకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# గుజరాత్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

- పలు కట్టడాలు, సిటీల సందర్శన
- వల్లభాయ్ పటేల్ విగ్రహ నిర్మాణంపై అధ్యయనం
- అహ్మదాబాద్ లో గిఫ్ట్ సిటీ, సెప్ట్, సబర్మతి రివర్ ఫ్రంట్ పరిశీలన
- మంత్రి వెంట గుజరాత్ పర్యటనకు వెళ్లిన సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు





అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణ పనులు పున:ప్రారంభమవుతున్న నేపథ్యంలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ. అధ్యయనం చేస్తున్నారు. అమరావతిలో భారీ భవనాల నిర్మాణాల కోసం ముంబయి, ఢిల్లీలో పర్యటించారు. తాజాగా గుజరాత్ లో రెండు రోజుల పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో మంత్రి వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి, గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఉన్నారు. మొదటి రోజు ఆదివారం ఉదయం అహ్మదాబాద్ చేరుకున్న మంత్రి బృందానికి గుజరాత్ రాష్ట్ర అధికారులు ఘన స్వాగతం పలికారు. అహ్మదాబాద్ నుంచి బస్సులో ఏక్తానగర్ చేరుకున్నారు. ఏక్తానగర్ లో ప్రపంచంలోనే అతిపెద్దదైన సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని పరిశీలించారు. 597 అడుగుల ఎత్తుతో ప్రపంచలోనే అతి భారీ విగ్రహం నిర్మాణం ఏ విధంగా జరిగింది...ఎలాంటి సాంకేతికత ఉపయోగించారు...విగ్రహం తయారీలో ఎలాంటి నిర్మాణ సామాగ్రి ఉపయోగించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్థానిక అధికారులతో పాటు పటేల్ విగ్రహ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి సమాచారాన్ని మంత్రి బృందానికి వివరించారు. నర్మదా నది ఒడ్డున ఉన్న ఈ విగ్రహం నిర్మాణం అధ్యయనం ద్వారా అమరావతిలో నిర్మించదలచిన పలు విగ్రహాలపై ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం తో పాటు మరికొంతమంది ప్రముఖుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. దాంట్లో భాగంగానే వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించింది మంత్రి బృందం. విగ్రహం పరిశీలనతో పాటు దానికి అనుగుణంగా నిర్మించిన మరిన్ని కట్టడాలను మంత్రి బృందం పరిశీలించింది.

ఆ తర్వాత మధ్యాహ్నం ఏక్తానగర్ నుంచి అహ్మదాబాద్ శివారులోని గాంధీనగర్ జిల్లాలో ఉన్న గిఫ్ట్ (GIFT-GUJARAT INTERNATIONAL FINANCE TECH CITY) సిటీని మంత్రి బృందం సందర్శించింది...దేశంలోనే మొదటి ఇంటర్నేషనల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సెంటర్ గా గిఫ్ట్ సిటీ ఉంది.మొత్తం 866 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గిఫ్ట్ సిటీలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)తో పాటు అనేక సంస్థలు, కంపెనీలు, బ్యాంకులు, ఫిన్ టెక్ సంస్థలు ఉన్నాయి. గిఫ్ట్ సిటీని నేషనల్ హైవేస్ తో పాటు రైల్వే, మెట్రో రైల్వే లైన్ లకు కనెక్ట్ చేసారు. గిఫ్ట్ సిటీకి సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు అక్కడ కార్యకలాపాల గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గుజరాత్ అధికారులు వివరించారు. గిఫ్ట్ సిటీలో ఉన్న ఆటోమేటెడ్ చెత్త సేకరణ విధానం, 5.5 కిలోమీటర్ల పొడవుతో 8 సర్వీస్‌లకు సంబంధించిన పైపులు వెళ్లే యుటిలిటీ టన్నెల్ ను మంత్రి బృందం పరిశీలించింది..

గిఫ్ట్ సిటీ సందర్శన తర్వాత మంత్రి నారాయణ బృందం అహ్మదాబాద్‌లోని CEPT(CENTRE FOR ENVIRONMENTAL PLANNING AND TECHNOLOGY) యూనివర్శిటీని సందర్శించింది..ఈ యూనివర్శిటీ సహజ మరియు అభివృద్ధి చెందిన పర్యావరణం, సంబంధిత విభాగాలలో వివిధ కోర్సులను అందిస్తోంది. రాజధానిలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన అంశాలపై యూనివర్శిటీ అధికారులతో మంత్రి బృందం చర్చించింది. ఇప్పటికే అమరావతిని బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది ప్రభుత్వం. మాస్టర్ ప్లాన్ కు తగిన విధంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.

మొదటి రోజు చివరగా మంత్రి నారాయణ బృందం సబర్మతి రివర్ ఫ్రంట్ ను సందర్శించింది. అహ్మదాబాద్ లోని సబర్మతి నది ఒడ్డున అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని రివర్ ఫ్రంట్ గా పిలుస్తారు. సబర్మతి నదీ తీర ప్రాంతం అభివృద్ధి కోసం గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేకంగా సబర్మతి రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటుచేసింది. నదీ తీరాన్ని రక్షించడంతో పాటు పర్యావరణ హితంగా ఉండేలా, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఎంతో అద్భుతంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసింది. అమరావతి కూడా కృష్ణా నది ఒడ్డున నిర్మిస్తుండటంతో, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు. దీనికోసం సబర్మతి రివర్ ఫ్రంట్ ను ఏవిధంగా అభివృద్ధి చేసారనే దానిపై అధ్యయనం చేసారు. ముందుగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు రివర్ ఫ్రంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొదటి రోజు పర్యటన ముగిసిన తర్వాత అహ్మదాబాద్ లోనే రాత్రికి బస చేసారు మంత్రి నారాయణ, అధికారులు.. సోమవారం ఉదయం స్పోర్ట్స్ సిటీని సందర్శిస్తారు. స్పోర్ట్స్ సిటీ సందర్శనలో భాగంగా నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంను మంత్రి బృందం సందర్శించనుంది.

# దేశంలోని నాయకులకు ఆదర్శం సీఎం చంద్రబాబు

## - మంత్రి అచ్చెన్నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు






అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణలో, అంకిత భావంలో, భవిష్యత్తు కార్యాచరణలో, సంక్షోభాలను సంక్షేమంగా మార్చడంలో దేశంలోని నాయకులకే మన చంద్రన్న ఆదర్శమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజా రాజధాని అమరావతి సృష్టికర్త, పోలవరంతో తెలుగు నేలను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి, రైతాంగానికి భరోసా ఇచ్చే పథకాలు తిరిగి ప్రారంభించిన మహనీయులు చంద్రబాబు అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో దేశంలోనే అగ్రగామిగా నవ్యాంధ్ర నిలవాలని ఆకాంక్షించారు. పరిపాలనలో తిరుగులేని దక్షత ఉన్న నాయకుడిగా సమైక్యాంధ్రలోనూ, నవ్యాంధ్రలోనూ నిరూపించుకుని తిరుగులేని విజయాలకు సారథిగా నిలిచారని, ప్రజాభిమానం పొందారని కితాబిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన సారథిగా ఉంటూ.. ఆ రోజు .. హైటెక్ సిటీ నిర్మాణానికి ఎంతో కృషి చేసి ఎందరో కలలకు అండగా నిలిచారని, కలల సాకారానికి కృషి చేశారని, ఇవాళ అదే స్థాయిలో అమరావతి నిర్మాణానికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారని అన్నారు. పాలనపై పట్టు, సాంకేతిక అంశాలపై గొప్పనైన అవగాహన, అధ్యయనం వీటితో పాటూ అందరినీ కలుపుకుని వెళ్లే నాయకత్వం ఆయనను గొప్ప నాయకుడిగా మలిచాయని ప్రశంసించారు. ముఖ్యంగా సంక్షోభాల సమయంలో అవకాశాలు సృష్టించడం ఆయనకే సాధ్యం అని అన్నారు. రాక్షస పాలన అంతమొందించి కూటమి సారథిగా గొప్ప పాలన అందిస్తూ విజన్ 2047 సాధకుడిగా నిరంతరం శ్రమించడం ఆయన నిబద్ధతకు తార్కాణం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేతగా.. కార్యకర్తల కోసం నిరంతరం వారి బాగు కోసం పని చేయడమే కాదు వారి ఉన్నతికి వెనుకంజ వేయని నైజం ఆయన సొంతం అని అన్నారు. ఏ రోజూ కార్యకర్తలను కానీ నాయకులను కానీ ఒక్క మాట కూడా అనకుండా, అందరినీ ఏక తాటిపై నిలిచి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటే క్రమంలో విజయాలు సాధించే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపర చాణక్యుడు అని పేరుతెచ్చుకున్నారని ప్రశంసించారు. తమ కింజరాపు కుటుంబానికి పెద్ద దిక్కు గా నిలిచి, నాటి నుంచి నేటి వరకూ అనేక సందర్భాలలో.. ఒడిదొడుకులలో తమకు అండగా నిలిచి, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు నుంచి తన వరకూ పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. బడుగుల ఆత్మ బంధువు అన్నారు. తనతో పాటే తన అన్న కుమారుడు కింజరాపు రామ్మోహన్ నాయుడును సైతం పుత్ర వాత్సల్యంతో ఆదరించి అభిమానించి కేంద్ర పౌర విమానయాన శాఖ పదవి అందుకునే విధంగా చేశారని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆయన ఎన్నో ప్రణాళికల అమలులో ఉన్నారని ప్రశంసించారు.

### ప్రజలే చంద్రబాబు బలం: మంత్రి అనగాని

విజనరీ లీడర్ నారా నాయుడు నాయుడికి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాత్రి, పగలు శ్రమిస్తున్న చంద్రబాబుకు సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రజలే చంద్రబాబు బలం... ప్రజల కోసమే ఆయన జీవితం అన్నారు. నవనిర్మాణ దీక్షాదక్షుడు... అమరావతి రూపశిల్పి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలని చంద్రబాబు పెట్టుకున్న సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నాను. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రబాబు నాయకత్వంలో ఎక్కువ పర్యాయాల పాటు ప్రజలకు సేవలు అందించాలని భావిస్తున్నాను. అలుపెరగని శ్రామికుడైన చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశిస్తున్నానన్నారు.

### అవిశ్రాంత కృషీవలుడు: మంత్రి మండిపల్లి

రాష్ట్ర భవిష్యత్తు కోసం అలుపెరగని అవిశ్రాంత శ్రామిక కృషీవలుడు సీఎం చంద్రబాబు నాయుడు అని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబుకు మంత్రి మండిపల్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విజనరీ నేత నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు దూసుకెళుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకి రాయచోటి నియోజకవర్గ ప్రజానీకం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. నవ్యాంధ్ర జాతిపిత గా సీఎం చంద్రబాబు నాయుడు చిరకాలం నిలిచిపోతారని కొనియాడారు.

### రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి: మంత్రి ఆనం

యావత్ తెలుగు ప్రజలకు ఆదరణీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 75వ జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు. చంద్రబాబు విజన్, నాయకత్వం, సేవా భావం ఈ రాష్ట్రానికి వెలకట్టలేని స్ఫూర్తి. చంద్రబాబు ఇంకా ఎన్నో విజయాలు సాధిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. చంద్రబాబు ఆయురారోగ్యాల కోసం నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ప్రత్యేక హోమాలు యాగాలు నిర్వహిస్తున్నాం. సప్త నదుల నుంచి జలాలను తీసుకొచ్చి సప్త కలశాలతో హోమం నిర్వహిస్తున్నాం. ప్రజల ఆశీర్వాదాలతో మీరు శతాయుష్మంతుడిగా కొనసాగాలని కోరుకుంటున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు.

# 'మన చంద్రన్న' బుక్, పాట విడుదల

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యక్రమం
- ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరిన నాయకులు
- పుస్తక, పాట రచయితలు టీడీ జనార్ధన్, గుమ్మడి గోపాలకృష్ణకు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): పుడతారు మానవులు ఎందరో.. చరిత్రను సృష్టించేది కొందరే అంటూ సీఎం చంద్రబాబుపై ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రాసిన అద్భుతమైన పాటను, అలాగే చంద్రబాబు రాజకీయ అరంగేట్రం నుంచి నేటి వరకు ప్రజలకోసం, బడుగు బలహీన వర్గాల సాధికారతకోసం, నాడు ఉమ్మడి రాష్ట్ర సంక్షేమం కోసం, నేడు నవ్యాంధ్ర నిర్మాణం కోసం ఆయన చేస్తున్న కృషిపై పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ ఫోటోలతో రూపొందించిన మన చంద్రన్న పుస్తకాన్ని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ..చేసిన మంచిని మరచిపోతున్న ఈ రోజుల్లో ప్రజల శ్రేయస్సుకోసం, వారి ఉన్నతికోసం ప్రజా నాయకుడు చంద్రన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకొచ్చిన మన చంద్రన్న పుస్తకం అద్భుతమని ప్రశంసించారు. ఎంతో వివరంగా ఫోటోలతో చంద్రబాబు 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఆయన ప్రజలకు చేసిన మేలు ఈ పుస్తకం స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. దీన్ని అందరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

అలాగే గోపాలకృష్ణ రాసిన పాట కూడా ఎంతో అద్భుతంగా ఉందన్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు, నాడు రాష్ట్రంలో విధ్వంసక పాలనపై గోపాలకృష్ణ రాసిన పాటలు అందరినీ కట్టి పడేశాయని.. సమాజంలో మంచి కోసం ఇంకా మరిన్ని పాటలు గోపాలకృష్ణ రాయాలని నేతలు కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, ఏఎస్ రామకృష్ణ, కార్పొరేషన్ ఛైర్మన్లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి గురుమూర్తి, గుమ్మడి గోపాలకృష్ణ, గొట్టిముక్కల రఘురామరాజు, హజ్ కమిటీ చైర్మెన్ హాజీ హసన్ బాషా, నేతలు ఏవీ రమణ, బుచ్చి రాంప్రసాద్, కోమటి జయరాం, వందనాదేవి, కోవెలమూడి రవీంద్ర, పాతర్ల రమేష్, రాజశేఖర్, ఎస్పీ సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాలో ఇద్దరు వైసీపీ నేతలు

- పరారీలో యడ్ల తాతాజీ, అతని సోదరుడు
- ప్రత్యేక బృందాలతో గాలిస్తున్న పోలీసులు
- ఇద్దరు ముఠా సభ్యుల అరెస్టు



పాలకొల్లు (చైతన్యరథం): హైదరాబాదు, విశాఖపట్నం కేంద్రాలుగా చేసుకుని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ యువతను చెడు మార్గంలో మళ్ళి స్తున్న ఆరుగురు ముఠాలో ఇద్దరిని ఆదివారం ఉదయం పోలీ సులు అరెస్ట్ చేశారు.. వైసీపీ నేతలుగా ఉన్న ఇద్దరు పరారీలో ఉన్నారు. నరసాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీ వేద పాలకొల్లు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం... వైసీపీ నాయకుడు యడ్ల తాతాజీ, అతని సోదరుడు యడ్ల నాగేశ్వరరావు గత పదేళ్లుగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ రాకెట్ నడుపుతున్నారు. అలాగే మండెల వెంకట్రావు, ఎరుబండి వెంకట మురళిలు కూడా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తు న్నారు. వీరిద్దరిని ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో పాల కొల్లు టౌన్ పరిధి పెనుమ దం బైపాస్ రోడ్డు సమీపంలోని టీ- జంక్షన్ వద్ద టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెట్టింగ్ నిర్వ హణలో కీలక వ్యక్తులు అయిన వైసీపీ నేత యడ్ల తాతాజీ, ఆయన సోదరుడు యడ్ల నాగేశ్వరరావు పరారయ్యారు. వీరి అరెస్టు కోసం రెండు ప్రత్యేక పోలీసు బృందాలను నియమించారు. నరసాపురానికి చెందిన సాయి, కోటి, సఖినేటిపల్లి చెందిన సుబ్ర హ్మణ్య, రాజోలుకు చెందిన హనుమ, మలికిపురాని చెందిన శ్రీను బెట్టింగ్ లో పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈ చట్ట వ్యతిరేక రాకెట్‌లో మరి కొందరి భాగస్వామ్యం కూడాఉన్నట్లు డీఎస్పీ చెప్పారు. వీరందరినీ గుర్తించి త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. అరెస్టు అయిన నిందితుల నుంచి రెండు లాప్టాప్‌లు, 10 మొబైల్స్, 33వేల నగదు, హుండయి క్రెటా ఏపీ 40 ఏజీ 5225 కారులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి క్రికెట్ బెట్టింగ్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న పాలకొల్లు టౌన్ ఇన్స్పెక్టర్ కే రజిని కుమార్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

### వైసీపీ నేతలపై తల్లిదండ్రుల ధ్వజం

పాలకొల్లు ప్రాంతంలో సంచలనం సృష్టించిన క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహణ ముఠాలో వైసీపీ నేత యడ్ల తాతాజీ, అతని సోదరుడు ఉండి యువతను చెడగొట్టి వారి ప్రాణాలు మీదకు తీసుకురావడం దారుణమైన విషయమని తల్లిదండ్రులు దుమ్మెత్తి పోస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వృత్తిగా చేసుకుని పిల్లల జీవితాలతో చెలగాటమాడే వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

# క్రమశిక్షణకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న బాల్యమిత్రులు
- తిరుపతి ఎస్వీయూలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు
- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శాప్ చైర్మన్ రవినాయుడు
- సీఎం బాల్య, సహచర మిత్రులతో ఆత్మీయ సమావేశం
- సీబీఎన్‌తో తమ అనుభవాలను పంచుకున్న వైనం






తిరుపతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలోని సెనేట్ హాలులో పూర్వవిద్యార్థుల సహకారంతో సీఎం చంద్రబాబు బాల్య మిత్రులు, సహచర మిత్రులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు 75 సంవత్సరాల ప్రస్థానాన్ని, అనుభవాలను వారంతా నెమరువేసుకున్నారు. చంద్రబాబు నాయుడు బాల్యం, విద్యాభ్యాసం, రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. తొలుత శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు సీఎం చంద్రబాబునాయుడని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఆయన 75ఏళ్ల ప్రస్థానాన్ని, అనుభవాలను తెలుసుకోవాలని ప్రతీఒక్కరూ తాపత్రయ పడుతున్నారన్నారు. ఆయన ప్రస్థానం, జీవితాన్ని నేటి యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు బాల్య, సహచర మిత్రులు, రాజకీయ శిష్యులు, గురువులు చంద్రబాబుతో తమకున్న అనుభవాలను పంచుకున్నారు.

## విద్యార్థి దశలోనే శ్రమదానం..

మొదటిగా చంద్రగిరి నియోజకవర్గం శేషాపురానికి చెందిన సీఎం చంద్రబాబు బాల్యమిత్రుడు బొబ్బా దత్తాత్రేయుడు మాట్లాడుతూ చంద్రబాబు, తానూ శేషాపురంలో కలిసి చదువుకున్నామని, ఆయన జ్ఞాపకశక్తి అపారమైనది అన్నారు. పాఠశాలస్థాయిలోనే శ్రమదానం చేయడంతోపాటు మాతో సహా చేయించేవారని తెలిపారు. ఇప్పటికీ తన చిన్ననాటి స్నేహితులను పేరుపేరునా పిలుస్తారన్నారు. అనంతరం ఆయన తోటి విద్యార్థి శేషాపురానికి చెందిన చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చంద్రబాబు అత్యంత చురుగ్గా ఉండేవారన్నారు. చిన్నవయసులోనే వ్యవసాయం చేసి తమకున్న 5 ఎకరాల భూమిని 20 ఎకరాలు చేశారన్నారు. మేమిద్దరం కలిసి ఎస్వీ యూనివర్సిటీలో చదువుకున్నామని, రాజగోపాల్‌రెడ్డి దగ్గర రాజకీయం శిష్యరికం చేశారన్నారు. నేడు ప్రపంచం మెచ్చిన నాయకుడిగా ఆయన ఎదగడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రణాళికాబద్ధంగా అడుగులు..

కందులవారిపల్లికి చెందిన కొత్తపల్లి దేవరాజ్‌నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు చిన్నప్పటి నుంచి ఇప్పటికీ ఆయన గురించి తనకు తెలియనిది ఏమీ ఉండదని అన్నారు. పట్టుదల, సహనానికి మారుపేరు సీఎం చంద్రబాబునాయుడన్నారు. చిన్నప్పటి నుంచే లీడర్ అవ్వాలనేది చంద్రబాబు అభిలాష అన్నారు. కష్టం, సహనం, క్రమశిక్షణను నమ్ముకుని ఎదిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ఎదిగిన వ్యక్తని గుర్తు చేశారు. పీజీలో ఉంటుండగా యూత్ కాంగ్రెస్ నుంచి లీడర్‌గా నిలబడ్డారన్నారు.

## చంద్రబాబు వల్లే రాజకీయంలోకి వచ్చా..

సీఎం చంద్రబాబుకు అత్యంత రాజకీయ సహచరుడైన మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ తనను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకొచ్చే ఎమ్మెల్యే చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, చరిత్ర సృష్టించిన మహానాడులో అత్యంత క్రమశిక్షణతో మమ్మల్ని నడిపించారని వివరించారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. టీడీపీని పునాదిస్థాయిలో బలపరిచడంలో ఆయనదే కీలకపాత్రని అన్నారు. ప్రజాసేవే పరమావధిగా జీవిస్తున్నారన్నారు.

## బడుగు, బలహీన విద్యార్థులకు అండగా..

ప్రొఫెషర్ దేవసేన నాయుడు మాట్లాడుతూ 1973లో ఎస్వీయూలో ఎమ్ఏ ఎకనామిక్స్‌లో చేరానని, అప్పటికే చంద్రబాబు తనకు సీనియర్ అని చెప్పారు. ఎకనామిక్స్ డిపార్టుమెంటు ఛైర్మన్‌గా కూడా చేసేవారని, అన్ని కార్యక్రమాల్లోనూ చాలా చురుగ్గా పాల్గొనేవారన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు విద్యార్థి దశ నుంచే బడుగు బలహీన వర్గాల విద్యార్థులను అన్ని విధాలుగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేయడం గమనించానన్నారు. 1977లో ఎమ్మెల్సీగా పోటీ చేయాల్సిన ఆయన కొన్ని సమీకరణాల వల్ల ఆగిపోయారని, ఆ తర్వాత ఎమ్మెల్యేగా అవకాశం రావడం, గెలుపొందారన్నారు. ప్రస్తుతం దేశం గర్వించదగ్గ నాయకుడిగా ఎదిగిన ఆయనతో జర్నీ చేయడం గర్వంగా ఉందన్నారు.

## పట్టుదల, సహనం ఆయనకు బలం..

సీఎం చంద్రబాబుకు మరో రాజకీయ సహచరుడైన పులిచర్ల సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ 1978లో తామిద్దరం రాజకీయ ప్రయాణం మొదలుపెట్టామన్నారు. చంద్రబాబును ఒక నాయకుడు కుర్రాళ్లు మీకెందుకు రాజకీయమంటూ అవహేళనగా మాట్లాడారని, దానికి చంద్రబాబు బదులిస్తూ ఏదొక రోజు నేను నాయకుడినవుతానని, అప్పుడు చూసుకుందామని సవాల్ విసిరారని గుర్తు చేశారు. మరో నాయకుడు మాకు అపాయిట్‌మెంట్ ఇచ్చి సుమారు గంటసేపు వేచిఉండేలా చేసి మా సహనంతో ఆడుకున్నారన్నారు. నేను వెళ్లిపోయినా కూడా చంద్రబాబు మాత్రం ఓపికగా ఉండి ఆయనను కలిసి వచ్చారన్నారు. అప్పుడు ఆయనకున్న పట్టుదల, సహనం గురించి బాగా తెలుసుకున్నానన్నారు. 1994 నాటికి ప్రజల్లో చంద్రబాబుకు అపారమైన అభిమానం నెలకొందన్నారు. ఆయన పేరు ఒక బ్రాండ్‌గా ఏర్పడిందన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పనిచేశాం..

సీఎంకు అత్యంత సన్నిహితుడు, సీనియర్ జర్నలిస్ట్ రవి మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో తామంతా ప్రణాళికాబద్ధంగా పనిచేశామని అన్నారు. యూనివర్సిటీ ఎన్నికల్లో సైతం క్రమశిక్షణతోపాటు సమర్థులైనవారిని మాత్రమే పరిమితంగా ఎంపిక చేసేవారని వివరించారు. ఎదుటి వ్యక్తులను సమన్వయపరచడంలో చంద్రబాబు సిద్ధహస్తులన్నారు. రాజకీయంగా వ్యతిరేకత ఉన్న గ్రామాల్లో సైతం ఆయన పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకుని పరిష్కరించారన్నారు. ప్రతీ అంశం మీద సమగ్ర అవగాహన పెంచుకునేవారని తెలిపారు. యూనివర్సిటీలో కమ్యూనిస్టు పార్టీలు సైతం ఆయనతో సమన్వయం అయ్యేవని వెల్లడించారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

## ఎన్నికల్లో సరికొత్తగా ప్రచారం..

సీఎం చంద్రబాబు తోటి విద్యార్థి బీవన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 1978లో ఎమ్మెల్యేగా పోటీచేసినప్పుడే సీఎం చంద్రబాబు వినూత్నంగా ఓటర్లకు ఉత్తరాలు రాసేవారన్నారు. హెరిటేజ్ సంస్థ స్థాపించినప్పుడు 15 పేజీలతో రూపొందించిన ప్రణాళికను చూసి ఆశ్చర్యమేసిందన్నారు. మరో సహచర విద్యార్థి రాధాకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయ్యాక తననొకసారి చూసి తన భుజం మీదా చేయి వేసినప్పుడు నా చుట్టూ ఉన్న స్నేహితులందరూ ఆశ్చర్యానికి లోనయ్యారని, ముఖ్యమైన మీటింగ్‌లో ఉన్నప్పుడు కూడా తాను వెళ్తే తనతో మాట్లాడేవారని వివరించారు. ఎంత ఎదిగినా ఎదుటి వ్యక్తులకు గౌరవం ఇచ్చే వ్యక్తి చంద్రబాబు అన్నారు. మరో స్నేహితుడు చిల్లంగి రమణ మాట్లాడుతూ 1977లో తాను ఎక్కువగా గొడవలు పడేవాడినని, అప్పట్లోనే చంద్రబాబు తనను పిలిచి మంచి చెడు చెప్పేవారన్నారు. అనుకున్నది సాధించడంలో ఆయనదే పైచేయిగా ఉండేదన్నారు. కష్టాన్ని, దైవాన్ని నమ్ముకున్న వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. అలాగే ఆనంద్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశను సీఎం చంద్రబాబు బాగా అనుభవించారన్నారు. చంద్రబాబుకు తన మన అనే బేధం ఉండదని, అందరికీ న్యాయం చేస్తాడని అన్నారు. అలాగే శేషాపురానికి చెందిన సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ 1978లో చంద్రబాబుకు కమ్మవారు, రెడ్డిలు ఓట్లు వేయలేదని, ఎస్సీలు, బీసీలు మాత్రమే ఆయనకు ఓట్లు వేశారని గుర్తు చేశారు. ఆఖరికి మా మిత్రులు సైతం దొంగ ఓట్లు వేసి చంద్రబాబును ఓడించాలని కుట్రపన్నారన్నారు. ఆయన సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసినప్పుడే ఎన్టీఆర్‌తో పరిచయం ఏర్పడిందన్నారు. ఆయనకు 16 గంటలు పనిచేయకపోతే నిద్రపట్టదన్నారు. అలాగే రామ్‌నాథం నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ఆలోచన విధానమే ఆయనకు బలమని, రాజధాని నిర్మాణానికి సైతం రైతులు ముందుకొచ్చి తమ భూములను స్వచ్ఛందంగా ఇస్తున్నారంటే ఆయన పరిపాలన ఏ విధంగా ఉందో చెప్పొచ్చన్నారు.

## ఉన్నత వ్యక్తిత్వం చంద్రబాబుది..

చంద్రబాబు సహచరుడు మునిరత్నం నాయుడు మాట్లాడుతూ ఇండియన్ ఎకనామిక్స్ అసోసియేషన్‌లో ప్రతీ ఏటా ఆయన ఉపన్యాసం ఉంటుందని, రాష్ట్రంలో ఏం చేయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఢిల్లీలో ఉండే యూనివర్సిటీలన్నీ ఏపీలో ఉండాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారన్నారు. తనకు హాని చేసినవారిని సైతం పట్టించుకోని ఉన్నత వ్యక్తిత్వం చంద్రబాబుదన్నారు. అనంతరం చంద్రబాబుకు గురువైన మురళీ మాట్లాడుతూ యువతను ఆర్గనైజ్ చేయడంలో చంద్రబాబు చురుగ్గా ఉండేవారన్నారు. ఆయన వర్గం ప్రణాళికాబద్ధంగా పనిచేసేదన్నారు. తమ హక్కుల కోసం పోరాడారే తప్ప యూనివర్సిటీ ఆస్తులకు నష్టం చేయలేదన్నారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మన యూనివర్సిటీలో చదవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన ముందుచూపుతో చేసిన అభివృద్ధి ఫలాలను తెలంగాణ ప్రభుత్వం అనుభవిస్తుందన్నారు. 2047లో ఏపీ అభివృద్ధి సాకారమవుతుందని స్పష్టం చేశారు. వైస్ ఛాన్సలర్ సీహెచ్ అప్పారావు మాట్లాడుతూ ఎస్వీయూ విద్యార్థి గ్లోబల్ లీడర్‌గా ఎదగడం మనమంతా గర్వించదగ్గ విషయమన్నారు. సీఎం దృష్టి 2047 స్వర్ణాంధ్రప్రదేశ్‌పైనే ఉందన్నారు. దానికోసమే పీ-4 విధానాన్ని తీసుకొచ్చారన్నారు. సీఎం మొదటి శిష్యుడు మోహన్ మాట్లాడుతూ ఏపీకి బ్రాండ్ సీఎం చంద్రబాబే అనే స్థితిలో దేశం ఉందని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అలాగే రెడ్డివారి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగారని, రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి త్వరలోనే ఫలిస్తుందన్నారు. ఆయన దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధిపైనే ఉందన్నారు. సామాన్యుడి కనీస అవసరాలను తీర్చాలనే ఉద్దేశంతో ఆయన శ్రమిస్తున్నారని వివరించారు.

## అతిధులకు సత్కారం..

సీఎం చంద్రబాబు బాల్యమిత్రులు, సహచర మిత్రులు, గురువులు, శిష్యులను ఒక వేదికపైకి తీసుకొచ్చిన రవినాయుడు ఆలోచన హర్షదాయకమని, ఆయనతో మాకున్న అనుభవాలను పంచుకోవడం సంతోషంగా ఉందని సీఎం స్నేహితులు వివరించారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన అతిరథమహారదులందరితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారందరినీ శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ పూర్వ విద్యార్థులు పాకనాటి హరికృష్ణ, శేషాద్రినాయుడు, పత్తిపాటి వివేక్, రాంబాబు నాయుడు, భువనేష్ చౌదరి, మురళీ మోహన్, బి.ఉదయ్‌కుమార్, చంద్రప్రకాష్, అంజన్ సింగ్, ఉదయ్ భాస్కర్, రంగానాథ్‌బీ ఆనంద్ గౌడ్, మహేష్ యాదవ్, హేమంత్ రాయల్, రంజిత్, రామ్మోహన్, ఆర్.కె.నాయుడు, తోట వాసు, సునీల్ కుమార్ పాల్గొన్నారు.





# దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు

## పాలకొండలో ఘనంగా టీడీపీ అధినేత జన్మదిన వేడుకలు







పాలకొండ, (చైతన్యరథం): పాలకొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం భూదేవి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినం జరుపుకున్నారు, మాజీ టౌన్ అధ్యక్షులు సింహాద్రి గారు,కొత్తకోట వేనమ్మ, వై.శ్రీనివాసరావు,కుంపి తదితరులు తీసుకువచ్చిన నూతన వస్త్రాలను పేద మహిళలకు వృద్ధులకు ఇంచార్జ్ భూదేవి గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమావేశం లో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఖండాపు వెంకటరమణ, మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన ,క్రమశిక్షణ కలిగిన నాయకుడు మన చంద్రన్న అని,ఆయన ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని,ఆయన నాయకత్వాన్ని అందరూ బలపరచి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సహకరించాలని కోరారు, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు మాట్లాడుతూ చంద్రన్న నాయకత్వం లో పనిచేయటం అదృష్టం అని అన్నారు,మాజీ టౌన్ అధ్యక్షులు గుమ్మిడి సింహాద్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర నిర్మాత మన చంద్రన్న ఇలాంటి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, ముఖ్యమంత్రి గా ఆయన నాయకత్వాన్ని బలపరచి సంక్షేమ పథకాలు పేదలకు చేరే విధంగా పనిచేస్తామని అన్నారు.అనంతరం స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించారు. 17 వ వార్డ్ కౌన్సెలర్ ఆకుల మల్లీశ్వరి, ఏఎంసీ వైస్ చైర్మన్ ముంజేటి త్రినాథరావు ,డైరెక్టర్స్ వేనమ్మ, రత్నకుమారి, గజలక్ష్మి, మూర మోహనరావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, జయలక్ష్మి,మాజీ జడ్పీటీసీ పాలక రాజబాబు,మాజీ ఎంపీపీ సవర కుంపి,పైడిరాజు, సర్పంచ్ లు అల్లు బుల్లిబాబు, చొంగ శివనంద,కర్నెన గణేష్, మజ్జి జయశంకర్, వీరఘట్టం టీడీపీ సీనియర్ నాయకులు సాసుబిల్లి బుజ్జిబాబు, పక్కి రవి కుమార్,గేదెల. గజేంద్రనాయుడు,లాస గణపతిరావు,బొత్స దుర్గారావు మాజీ మండల కన్వీనర్, పిన్నింటి వెంకటరమణ,. మారుపల్లి, మొఖలింగం, సాధు నారాయణరావు, గుడివాడ మహేష్ తెలుగుయువత, ధనుంజయ, కోట విస్సు,రాజేష్ నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొని అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపామని తెలిపారు.

### శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో..

అనంతపురం, (చైతన్యరథం): ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ దగ్గర ఆదివారం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికుడు నారాచంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ బి అనిత, రెక్టార్ ప్రొఫెసర్ జి. వెంకటనాయుడు రిజిస్ట్రార్ రమేష్ బాబు ు మాజీ రిజిస్ట్రార్ లు డాక్టర్ుధాకర్ బాబు, ప్రో "లక్ష్మయ్య నాన్ టీచింగ్ అధ్యక్షులు తిమ్మప్ప, నాన్ టీచింగ్ అధికారులు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడపూటి నారాయణస్వామి హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు జగదీష్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ కిరణ్, తెలుగుయువత నాయకులు భాస్కర్ నాయుడు ఎస్కేయు మాజీ అధ్యక్షులు తారక్ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి నాగ తిరుపాల్, భాస్కర్ విద్యార్థులు నవీన్ మనోహర్ సునీల్ పవన్ చందు మహేష్ తదితరులు పాల్గొని భారీ కేక్ కటింగ్ చేసి బాణ సంచాలు కలుస్తు వర్ధిల్లాలి వేఏళ్ళు చంద్రన్నా అంటు నినదిస్తూ ఆయన ఈ రాష్ట్రానికి చేస్తున్న సంస్కరణలు వివరిస్తూ గౌ "చంద్రబాబు నాయుడు పరిపాలన ఈ రాష్ట్రానికి ఎల్లవేళలా ఉండాలని అప్పుడే ఈ రాష్ట్రం గాడిన పడుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.


## ఘనంగా సీఎం చంద్రబాబు

# పుట్టినరోజు వేడుకలు

ఒంగోలు, (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఒంగోలు పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న బధిరుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, విజనరీ లీడర్, సమాజాన్ని 50 సంవత్సరాల ముందు చూపుతో ఊహించి పరిపాలన చేసే పరిపాలనా దక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భం. ప్రత్యేకించి వజ్రోత్సవ వేడుకలు జరుపుకునే సందర్భం పూర్తి చేసుకుని ఏడు వసంతాలు నిండిన అలాంటి మహనీయుడికి ఈరోజు బధిరుల పాఠశాలలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా ప్రత్యేకం" అన్నారు. "మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, బోడ రామకృష్ణ యాదవ్ గారి జన్మదినం కూడా నేడే కావడం. బధిరుల పాఠశాల పిల్లల సమక్షంలో చంద్రబాబు నాట కేక్ కటింగ్ చేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థులకు బట్టలు, పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమైన విషయం," అని అన్నారు. "బోడ రామకృష్ణ చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. వినడానికి, మాట్లాడడానికి మాటలు రావు కానీ వీరిలో ఒక విజ్ఞత ఉంది. ఒక రకమైన సృజనాత్మకత ఏర్పడుతుంది. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు అని టీచర్లు చెప్పిందాన్ని చక్కగా అర్థం చేసుకొని, వాళ్లు బాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా గొప్ప విషయం," అని కొనియాడారు."ఈ విద్యార్థులకు భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా మా వైపు నుండి సహాయ సహకారాలు అందించుటకు ముందు ఉంటామని" హామీ ఇచ్చారు."రామకృష్ణ మంచి సమచితమైన నిర్ణయం తీసుకోవడం కొనియాడదగ్గ విషయం. ఆ జన్మదిన కానుకల్ని ఎవరికి అందించాలో సరైన టైంలో సరైన నిర్ణయం తీసుకున్నారు," అని ప్రశంసించారు.

"అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఇక్కడ జరుపుకోవడం చాలా గొప్ప విషయం. భగవంతుడు మంచి ఆశీస్సులు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మరింత ముందుకు సాగే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను. ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన రామకృష్ణ యాదవ్ ను అభినందిస్తున్నాను. మరొక్కసారి బోడ రామకృష్ణ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు," అని డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్లూరి అశోక్, గుమ్మ గంగరాజు, మారబోయిన గంగరాజు యాదవ్, చల్ల నాగేశ్వరమ్మ, కొండరాజు శ్రీనివాస్ యాదవ్, బంక చిరంజీవి, ద్రవిడ దేశం కృష్ణారావు, రాఘవ రాజు, జాలయ్య, శ్రీనివాస్ యాదవ్, సుబ్రహ్మణ్యం, మారుతీ రావు, హరిబాబు పాల్గొన్నారు.



### అధినేతకు ఆలంబనగా...

విశాఖపట్టణం, చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పుట్టిన రోజు సందర్భం గా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తన సొంత డబ్బుతో 3 లక్షలు విలువ చేసే వాటర్ ప్యూర్ ఫియర్‌ను కొత్తూరు పంచాయతీ గ్రామంలో ఏర్పాటు చేశారు,



















# ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

అమలాపురం, (చైతన్యరథం): : నియోజకవర్గం అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మరియు పాలకొల్లు నియోజకవర్గం పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి గారి అద్వర్యము లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన వేడుకలు ఉదయం 10గంటలకు పేరూరు గ్రామ కూడలిలో నాలుగు ప్రదేశాలలో అత్యంత వైభవంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు, ఒకప్రదేశంలో ప్రత్యేకముగా మహిళల తో కేక్ కటింగ్ తదనంతరం ఆయన నివాసము లో మెగా రక్తదాన శిబిరం, అమలాపురం రూరల్ ఈదరపల్లి హరి మనోవికాస కేంద్రం లో మానసిక వికలాంగ పిల్లలకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కేక్ కటింగ్ మారియు మెగా రక్త దాన శిబిరాన్ని అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఐతాబత్తుల ఆనందరావు గారు ప్రారంభించినారు .ఈ కార్యక్రమములో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ అల్లాడి సోంబాబు మరియు ఇతర కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజోలు నియోజకవర్గంలో ఘనంగా...

రాజోలు:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మంగెన రాధకృష్ణ, యం జి గార్డెన్స్ లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారి 75వ జన్మదినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా రాజోలు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ దేవ వర ప్రసాద్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గం పరిశీలకులు చిటికెల రామ్మోహన్ రావు పాల్గొని కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు కార్యకర్తల మధ్య ఆనందోత్సవాలతో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరము తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను క్లస్టర్లు యూనిట్లు బూత్ కన్వీనర్లకు ముఖ్య అతిథులైన ఎంపీ హరీష్ మాధుర్ గారు, శాసన సభ్యులు దేవ వర ప్రసాద్ , జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి గార్ల చేతులు మీదుగా అందజేశారు. రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో చిటికెనా రామ్మోహన్ రావు,మానేపల్లి అయ్యోజీ వేమా, అడబాల సత్యనారాయణ, అడబాల యుగంధర్, ముపర్తి నాని, రాపాక నవరత్నం, తాడి సత్యనారాయణ, వర్ధినీడి బాబ్జి, అడబాల రాంబాబు, మెడిచర్ల సత్యవాణి, గెడ్డం సింహ,మంగెన భూదేవి, మోకా పార్వతి, బందెల పద్మ, పినిశెట్టి బుజ్జి, చెల్లింగి సత్యనారాయణ, గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, మానేపల్లి బాలాజీ వేమా, కాండ్రేగుల సత్యనారాయణ, కౌర శ్రీనివాస్, కడలి కృష్ణ మోహన్, గాలీదేవర వెంకన్నబాబు, కస్తుర్తి త్రినాథ స్వామి, జంపన రామకృష్ణ రాజు, మామిడిశెట్టి నాగరాజు, కడలి శ్రీనివాస్, ముపర్తి వెంకటరత్నం, అడబాల సాయి, అనుచూరి పూరీషోత్తం, కడలి రమేష్, కుంచె గంగ చలం,బొక్క గోవింద్, రంగరాజు, దాకే ఏడుకొండలు,అడబాల విజయ్, కడలి మోహన్, కుడిపూడి శ్రీనివాస్, కోటిపల్లి చింత లక్ష్మి, మట్టపర్తి లక్ష్మి, చింతపల్లి నాగ లక్ష్మి, కాండ్రేగుల భవాని, కడలి సునీత, కడలి పద్మ వతి,కడలి దుర్గ, చెల్లింగి జాంబవతి , ముత్యాల దుర్గ దేవి, తోట పుష్ప కుమారి, కొత్తపల్లి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం రూరల్‌లో...

రాజమహేంద్రవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు 20. 4. 25. ఆదివారం ఉదయం రాజమండ్రి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మత్సేటి శివ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో బొమ్మూరు గ్రామ దేవత శ్రీ దోశలమ్మ అమ్మ వారి ఆలయం లో చంద్రబాబు పేరున పూజలు చేయించిన అనంతరం రూతు వృద్ధాశ్రమంలో వృద్దులకు ఆల్పాహారం మరియు నూతన వస్త్రాలు పంచిపెట్టారు తరువాత ప్రతేక ప్రార్ధన చేయించడం జరిగింది అలాగే బొమ్మూరు సెంటర్ లో మన శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారి చేతుల మీదుగా చంద్రబాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం అనంతరం కేక్ కట్ చేసి వృద్దులకు చీరలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మార్ని వాసుదేవ్ కామిని ప్రసాద్ చౌదరి, పిల్లా తనూజా, పెనుముచ్చి సురేష్, పలివెల సత్యనారాయణ, మరడాపు రాంబాబు, రాయుడు సునీల్, పితాని రాజు, కోటిపల్లి అమ్ములు, కంటిపూడి బాబి, పేట వీరలక్ష్మి, నడిగట్ల కామేష్, నరాళశెట్టి శ్రీనివాస్, %ఖుఎస్త్ర% శ్రీను, రొంగల నరసింహ నాయుడు, దుగ్గిరాల రాజేష్, కంచర్ల లక్ష్మీ, రాయుడు అలేఖ్య, పిసిని రమణ, మత్సేటి త్రిలోక్, ఓలి శ్రీనివాస్, మంత్రి సురేష్, రాజు శాస్త్రి, చొల్లంగి రామలింగేశ్వరావు, శీలం నాగరాజు, దండింగి సురేష్, జాల నాని, రవి, వికాస్, వెంకట్, గురాణ రమణ, వాయిలపల్లి రవి, బషీర్, సాంబారి సతీష్, పండు తదితరులు పాల్గొన్నారు

## మండపేటలో...

మండపేట: రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మండపేట స్థానిక బస్టాండ్ వద్ద గల సూర్య కన్వెన్షన్ హాల్లో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా రాజమహేంద్రవరం ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ద్వారా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరంలో నియోజకవర్గం నలుమూలల నుండి కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. 450 మంది రికార్డు స్థాయిలో రక్తదానం చేయడం విశేషం. అనంతరం రక్తదానం చేసిన వారికి ఎమ్మెల్యే వేగుళ్ళ సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టీడీపీ యువనేత కుమార్ బాబు, బిజెపి నాయకులు సాయిరాం, కోన సత్యనారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, రాయవరం మండల అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావు, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
















## అమ్మవారి సన్నిధిలో సీఎం చంద్రబాబు పేరిట హెూమాలు

విజయవాడ, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆదివారం విజయవాడ శ్రీ కనకదుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయం, రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో యజ్ఞ యాగాది హెూమాలతో వేద ఆశీర్వచనములతో క్రతువులు నిర్వహించడం జరిగింది. వీటిలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు కె బుచ్చి రాంప్రసాద్ విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో చండీ హెూమం జరిపించి స్వామి అమ్మవార్ల ఆశీర్వచనములు చంద్రబాబు నాయుడుపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.











## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### రోగులను పరీక్షించిన ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు

### 600 మందికి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ

రామచంద్రపురం, ఏప్రిల్ 20: నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో “సత్యం వాసంశెట్టి ఫౌండేషన్” ఆధ్వర్యంలో సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్, కే టి సి విద్యాసంస్థల సౌజన్యంతో రామచంద్రపురం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు హాజరై ఉచిత వైద్యం, మందులు పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిపి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు, ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల సమస్యలకు, కంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. తమ ఫౌండేషన్ తో కలిసి ఉచిత మెడికల్ క్యాంపుకు సహకరించిన సేవ్ ద పీపుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ సుధీర్ కు , కే టి సి విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరం అనంతరం సేవా దృక్పథంతో,సామాజిక సేవలో భాగంగా ఉచిత వైద్య సిబ్బంది పాల్గొన్న డాక్టర్ల బృందాన్ని, పాల్గొన్న సిబ్బందిని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరపున దుస్సాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 600 మంది వైద్యసహాయం పొందడం ఆనందకరమన్నారు. పేద పేదల ఆరోగ్యం కోసం, సంక్షేమం కోసం పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం గారికి సేవ్ ద పీపుల్ చైర్మన్ సుధీర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.









## కాకినాడలో కోలాహలం

కాకినాడ, (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ అధినేత జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రివర్యులు చిక్కాల రామచంద్రరావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజుని పురస్కరించుకొని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించి అనంతరం భారీ కేక్ ను కట్ చేశారు. మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొన్నారు.

**అమలాపురం రూరల్‌లో....**

**అమలాపురం:** అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పాలకొల్లు నియోజకవర్గం పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ అల్లాడి సోంబాబు ఇతర కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉయ్యూరులో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

### కుట్టు మిషన్లు, తోపుడు బళ్ళు, మూడు చక్రాల సైకిళ్లు, టిఫిన్ బళ్ళు పంపిణీ

ఉయ్యూరు, (చైతన్యరథం): మండలం గండిగుంట నందు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా దండమూడి చౌదరి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, తోపుడు బళ్ళు, మూడు చక్రాల సైకిళ్లు, టిఫిన్ బళ్ళు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మినిస్టర్ వాసంశెట్టి సుభాష్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు, శ్రీ దండమూడి చౌదరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.














# చంద్ర దర్శనం పుస్తకావిష్కరణ

అమరావతి, (చైతన్యరథం): హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.75వ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు 75 కిలోల కేట్ చేశారు. వేడుకల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, సీనియర్ నేతలు బక్కాని నరసింహులు, పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకుని పాలన అందించే నాయకుడు చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే సోమిరెడ్డి కొనియాడారు. ఎన్నో సంస్కరణలు తేవడం ద్వారా తెలుగురాష్ట్రాల దశదిశ మార్చిన విజనరీ లీడర్ చంద్రబాబు అని అన్నారు. హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్టు...ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులకు అంకురార్పణ జరిగింది ఆయన ఆలోచనలు, విజన్ తోనే వచ్చాయన్నారు. ఈ రోజు తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1గా ఉందంటే అప్పట్లో చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు నాయకత్వంలో పనిచేసే అవకాశం తమకు దక్కిందన్నారు. నలభై ఏళ్లుగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని చెప్పుకునేందుకు గర్వపడుతున్నామన్నారు. హైదరాబాద్ ను కోల్పోయామనే బాధ ఉన్నప్పటికీ, అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఆయన పాలన రాష్ట్రానికి అనివార్యమన్నారు.





# శ్రీకాళహస్తిలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## తల్లి బృందమ్మతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

(శ్రీకాళహస్తి, చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దగ్గర శ్రీ నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానము నందు పనిచేస్తున్న సెక్యూరిటీ, స్వీపర్లకు బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ చీరలు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ రోగులకు పండ్లు బ్రెడ్ పంచారు. ప్రభుత్వ హాస్పిటల్ సమీపము గల అన్న క్యాంటీన్ దగ్గర పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. పట్టణంలోని బీసీ బాలికల వసతి సముదాయములో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ దాబీనివేదిత మోరే, ఉమేష్ రావు మోరే ఆధ్వర్యంలో జయరామరావు వీధిలో ప్రత్యేక ప్రతిభవంతుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 24వ వార్డు మాజీ కౌన్సిలర్ బీమల మునికృష్ణ, మిత్ర బృందం సిద్దులయ్య, అనుదీప్ (చిన్న),సుబ్బు శ్రీనివాసులు (చిన్న), నాదముని, భారతకుమార్, రాజశేఖర్ ఆధ్వర్యంలో గాలిగోపురం దగ్గర 75 కేజీల భారీ కేక్ను కట్ చేశారు. బ్రిడ్జి సమీపంలో గల అన్నా క్యాంటీన్ దగ్గర పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నక్కల కాలువ దగ్గర శ్రీకాళహస్తి పట్టణ మార్వాడిలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు







### సీఎం చందబాబు బాటలోనే...

కోవూరు, (చైతన్యరథం): శ్రీ నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆదివారం వేడుకగా నిర్వహించారు. పలు ఆశ్రమాలలో ఉన్న వందల మంది అనాథ పిల్లలకు భోజనం ఏర్పాట్లు చేసి కేక్ కట్ చేసుకుని వారితో కలిసి భోజనం చేశారు. ఆశ్రమంలో ఉన్న పిల్లల చదువుకు అవసరమైన నోట్ బుక్స్ పెన్స్ పెన్సిల్స్ వివిధ వస్తువులు అందించారు. నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఒక కార్యకర్తగా నేను ముందుంటానన్నారు.




# దర్శిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

దర్శి, (చైతన్యరథం): నియోజకవర్గంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన 75వ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్, స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి, కేక్ కట్, అన్నదానం చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో పాటు మాజి శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, చిన్న, వాసు నియోజకవర్గం లోని వివిద హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

దర్శి నియోజకవర్గంలో ఊరూరా పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఐదు మండల కేంద్రాలలో, గ్రామాలలో జన్మదిన వేడుకలు పండుగలా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానాలు నిర్వహించి, పూజా కార్యక్రమాలు జరిపారు. లబ్దిదారులకు చెక్కులు పంపుణి, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, అనాధాశ్రమాలలో వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ, సేవా కార్యక్రమాలను చేపట్టారు.




























# ఆంధ్రుల ఆశాజ్యోతి సీఎం చంద్రబాబు

## మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధికి మార్గ దర్శకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినులతో కలసి సీఎం బర్త్డే వేడుకలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జరుపుకున్నారు. మాజీ మంత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేసి విద్యార్థినీలకు కేక్ తినిపించారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ,వృద్ధాశ్రమం లో వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.

**మడకశిరలో...**

**మడకశిర:** పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ ం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మడకశిర పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు ,పాలు, బ్రెడ్లను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం కృషిచేసిన శ్రామికుడు , నదుల అనుసంధానం, కొన్ని వందల పెట్టుబడులు, కొన్నివేల సంస్కరణలు, లక్షల్లో ప్రపంచానికి సాంకేతిక నిపుణులను అందించిన దార్శనికుడు, వందల్లో నేతలను తయారుచేసిన అధినాయకుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, హనుమంతు, శ్రీనివాసులు, సీనప్ప, నాగేంద్ర, విక్రం టైలర్ ఈశ్వర్, రమేష్ ,బలరాం,వెంకట లక్ష్మమ్మ,క్లస్టర్ ఇంచార్జిలు నాగరాజు,ాగరాజు,ప్రధాన కార్యదర్శిలు,రంగే గౌడ్ ,పుల్లయ్య, తెలుగుయువతతిమ్మరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి,హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, కట్టా మున్సిపల్ మాజీ చైర్మన్ సుబ్బరాయుడు ,కిషోర్ , మార్కెట్ బాబు , గంగాధర్, నాగరాజు,రమేష్ , రవి, ఈశ్వర్ ,డీలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

**అనంతపురంలో...**

**అనంతపురం:** అనంతపురం పట్టణం యేసు కృపామందిరం చర్చిలో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో 70మంది పాస్టర్స్ కు నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజు న 8427 మందికి ఒక్కొక్కరి కి 35000/- పాస్టర్స్ గౌరవ వేతనం ఇవ్వడం హర్షదాయకం అన్నారు. రాబోయే రోజుల్లో పాస్టర్స్‌కు స్వర్ణ యుగం వస్తుందన్నారు

**నందికొట్కూరులో...**

**నందికొట్కూరు:** పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచడం జరిగినది. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

# చంద్రబాబు ప్రస్థానం అందరికీ ఆదర్శం

## శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప

హిందూపురం, (చైతన్యరథం): సామాన్య రైతు బిడ్డ స్థాయి నుండి భారతదేశానికి అత్యున్నత ముఖ్యమంత్రిగా ఎదిగిన నారా చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శమని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు గడించి తనకంటూ ఒక ప్రత్యేక స్థాయిని సంపాదించుకున్నారన్నారు. రాజకీయాలలో నిత్య కృషి వలుడు అలుపెరుగని పోరాట యోధుడు ప్రజల మనిషి అభివృద్ధి ప్రదాత సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి అన్నారు. సంపద సృష్టికర్త తెలుగు ప్రజల నమ్మకం బావి తరాల బంగారు భవిష్యత్తును నిత్యం రచించే నీ కలం తెలుగు ప్రజల అభివృద్ధికి అండగా నీ సంకల్పం సంక్షేమమే నీ ఆయుధం

















రాజకీయ గగనతలాన తలెత్తి నిలిచిన శిఖరమా తెలుగు ప్రజల బ్రతుకుల్లో ఉషోదయాన్ని నింపే రవి కిరణమా నీకు పాదాభివందనం అంటూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి న్రారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీరు మీ కుటుంబం సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఇలాగే ప్రజల కోసం కార్యకర్తల కోసం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శుభాకాంక్షలు తెలిపారు.

# జమ్ముకాశ్మీర్‌లో వర్ష బీభత్సం

## - ముగ్గురు మృతి, పలు ఇళ్లు ధ్వంసం





శ్రీనగర్: జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. రాంబాన్ జిల్లాలో ఆదివారం ఉదయం పలు ప్రాంతాల్లో మెరుపు వరదల కారణంగా ముగ్గురు మృతి చెందారు. సుమారు 200 మందిని సహాయక సిబ్బంది రక్షించింది. నశ్రీ, బనిహాల్ మధ్య సుమారు డజను ప్రాంతాల్లో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో వాహనాల రాకపోకలను రద్దు చేసారు.

చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియాలోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూలో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమై గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది.

రాంబాన్ జిల్లా సెరి బగ్నా గ్రామంపై ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు విరుచుకుపడటంతో ముగ్గురు మృతి చెందినట్టు అధికారులు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం ఎస్‌డీఆర్‌ఎఫ్‌తో ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు చేపడుతోంది. చంబా సేరీ గ్రామంలో ముగ్గురు చిన్నారులు వరద నీటిలో చిక్కుకుపోవడంతో వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా చీనాబ్ వంతెన సమీపంలోని ధరంకుండ్ గ్రామాన్ని వరదలు ముంచెత్తినట్టు అధికారులు తెలిపారు. పలు వాహనాలు కొట్టుకుపోగా, ఇళ్లలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తలించేదుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో 50కి పైగా వాహనాలు నిలిచిపో యాయి. అక్కడి టన్నల్ ముందు కొండచరియలు విరిగిపడటంతో సహాయక చర్యల్లో ఆటంకం తలెత్తింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. జమ్మూలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. శనివారం రాత్రి పిడుగు పాటుకు ఒక మహిళతో సహా ఇద్దరు గాయపడ్డారు. ధరంకుండ్ గ్రామంలో మెరుపు వరదలతో తీవ్ర నష్టం జరిగిందని, సుమారు 40 ఇళ్లు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు.

### సీఎం స్పందన

కాగా, మెరుపు వరదలు, కొండచరియలు భయోత్పాతం సృష్టిస్తుండటంతో పరిస్థితిని అంచనా వేసేందుకు జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అధికారులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి, ఉదంపూర్ ఎంపీ జితేంద్ర సింగ్ స్పందిస్తూ, డిప్యూటీ కమిషనర్ బషీర్-ఉల్-హక్ చౌదరితో తాను సంప్రదింపులు జరుపుతున్నానని, సహాయక చర్యలకు తగిన సాయం అందిస్తున్నామని చెప్పారు. అవసరమైతే తన నిధులను కూడా కేటాయిస్తానని చెప్పారు. ఇది భయాందోళనలకు గురికావాల్సిన సమయం కాదని, ప్రకృతి వైపరీత్యాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు.

# గోవును తప్పించబోయి కాలువలో పడ్డ కారు

## - ప్రమాదంలో ఎయిర్ హెూస్టెస్ మృతి

భోపాల్: మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్ధరాత్రి సమయంలో ఇద్దరు స్నేహితులతో కలిసి కారులో షికారుకు వెళ్లిన 21 ఏళ్ల ఎయిర్ హెూస్టెస్ ప్రాణాలు పోగొట్టుకుంది. కారు కాలువలో పడిపోవడంతో తలకు తీవ్రగాయాలై మరణించింది. ఆమె స్నేహితుడు జై అతి వేగంతో కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు దర్యాప్తులో తేలింది. శనివారం రాత్రి కోలార్ సిక్స్ లేన్‌లోని హెూలీ క్రాస్ స్కూల్ సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఎయిర్ హెూస్టెస్ హర్షిత ఇద్దరు స్నేహితులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా ఒక ఆవు అడ్డొచ్చింది. ఆ సమయంలో ఆమె స్నేహితుడు జై కారు డ్రైవ్ చేస్తున్నాడు. అప్పటికే కారు స్పీడ్‌గా వెళ్తుండటంతో కారును నడుపుతున్న జై ఆవును ఢీకొట్టకుండా ఉండేందుకు ప్రయత్నించి వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో క్షణాల్లోనే వారు ప్రయాణిస్తున్న కారు సమీపంలోని కాలువలో పడిపోయినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో జై, మరో యువకుడు సుజల్ గాయాలు లేకుండా తప్పించుకోగలిగారు కానీ హర్షిత తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేసినా ప్రాణాలు కాపాడలేకపోయారు. ఆసుపత్రిలో మరణించినట్లు ఆమె కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. బ్రెయిన్ డెడ్ కావడం వల్లే ఆమె చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. హర్షిత మృతదేహానికి హమీడియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటన తర్వాత నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు ఆమె స్నేహితుడు జైపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

హర్షిత జూలై 2023లో భోపాల్‌లోని ఒక సంస్థ నుంచి ఎయిర్ హెూస్టెస్ శిక్షణను పూర్తి చేసి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ద్వారా ఎంపికైంది. ఆమె తరచుగా ఉద్యోగ బాధ్యతల వల్ల మధ్యప్రదేశ్ వెలుపలి ప్రాంతాల్లో ప్రయాణిస్తూ ఉండేది. సోదరుడి పుట్టినరోజు కోసం భోపాల్ వస్తానని వచ్చి అనుకోని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది.





# బెంగళూరు విమానాశ్రయంలో తప్పిన ప్రమాదం

## - ఇండిగో విమానాన్ని ఢీ కొట్టిన టెంపో



బెంగళూరు: బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. విమానాశ్రయంలో ఆగి ఉన్న ఇండిగో విమానాన్ని టెంపో ట్రావెలర్‌ను ఢీకొట్టిన ఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. బెంగళూరు విమానాశ్రయ ప్రతినిధి మాట్లాడుతూ, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీకి చెందిన టెంపో ట్రావెలర్ నియంత్రణ కోల్పోయి విమానాన్ని ఢీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో టెంపో ట్రావెలర్ డ్రైవర్ గాయాలపాలవడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇంజిన్ తనిఖీ కోసం విమానాన్ని ఆల్ఫా పార్కింగ్ బే 71 వద్ద నిలిపి ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విమానం కింది భాగం, టెంపో ట్రావెలర్ పైభాగం దెబ్బతిన్నాయి. టెంపో డ్రైవర్ ఒక్కడికే గాయలైనట్లు సమాచారం.

ఈ ఘటనపై ఇండిగో సంస్థ స్పందిస్తూ.. బెంగళూరు ఎయిర్ పోర్టులో ఆగి ఉన్న విమానాన్ని టెంపో ఢీకొట్టడంపై తమకు సమాచారం అందిందని ఈ విషయంపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు సమాచారం వెల్లడించినట్లు తెలిపింది. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు తాము అధిక ప్రాధాన్యం ఇస్తామని.. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ టెంపో ఆకాశ ఎయిర్ సిబ్బందిని వారి కార్యాలయం నుంచి ఎయిర్ క్రాఫ్ట్ బే వద్దకు తీసుకురావడానికి వినియోగిస్తున్నారని తెలిపింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉన్న కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామన్నారు. ఈ ప్రమాదం వల్ల పలు విమాన సర్వీసుల్లో స్వల్ప అంతరాయం కలిగిందని.. తర్వాత వాటిని పునరుద్ధరించామన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని.. దీనిపై దర్యాప్తు ప్రారంభించామని ఇండిగో సంస్థ తెలిపింది.

# ఢిల్లీ విమానాశ్రయ అధికారుల తీరు సరిగా లేదు

## - జమ్మూకాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అసహనం



న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ విమానాశ్రయంపై విమర్శలు చేశారు. తాను ప్రయాణించే ఇండిగో విమానాన్ని శనివారం రాత్రి జైపూర్‌కు మళ్లించడంపై అసహనం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి తాను జమ్మూ నుంచి ఢిల్లీకి బయల్దేరానని ఆయన పేర్కొన్నారు. అయితే 3గంటల తర్వాత విమానాన్ని రాజస్థాన్‌లోని జూపూర్‌కు మళ్లించారని అన్నారు. సరైన సమాచారం లేకుండా అక్కడే గంటల తరబడి ఉండాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంపై ఢిల్లీ విమానాశ్రయ అధికారులు సరైన సమాచారం ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రయాణికుల విషయంలో వీరి అలసత్వం చూస్తుంటే సహనం కోల్పోతున్నామని.. మర్యాదగా మాట్లాడే పరిస్థితుల్లో కూడా తాను లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాఉంటే ప్రతికూల వాతావరణం కారణంగా శనివారం శ్రీనగర్ విమానాశ్రయంలో ఆరు విమానాలు రద్దు అయినట్లు విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు. విమానాల రాకపోకలకు అంతరాయం కలిగినందువల్ల ప్రయాణికులు విమానాశ్రయాల్లో గంటల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. దీని ప్రభావం ఇతర కనెక్టింగ్ విమానాలపై కూడా పడినట్లు తెలుస్తోంది. ఈ అసౌకర్యంపై ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు స్పందిస్తూ.. తమ బృందాలు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయని.. జమ్మూలో భారీ వర్షాలు, వడగళ్లు కురవడం వల్ల ఈ అంతరాయం కలిగిందని తెలిపింది.

# మహిళా ఆటోడ్రైవర్‌పై అత్యాచారం



ఆగ్రా: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. తమని తాము ఆర్మీ జవాన్లుగా చెప్పుకున్న ఇద్దరు వ్యక్తులు మహిళా ఆటో డ్రైవర్‌పై అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి కూతురికి మిలిటరీ స్కూల్లో సీటు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ఆమెను బలాత్కరించారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్న 36 ఏళ్ల మహిళ ఆటోను నిందితులు ఎక్కారు. ఈ సమయంలో వారు తమని తాము ఆర్మీ జవాన్లుగా చెప్పుకున్నారు. మాటల మధ్యలో మహిళ తన కూతురికి మిలిటరీ స్కూల్లో సీటు గురించి వారితో చర్చించింది. తాము ఈ విషయంలో సహకరిస్తామని వారు చెప్పారు. తాము ఉంటున్న హెూటల్‌కు వస్తే తీరిగ్గా ఈ విషయమై చర్చిద్దామని అన్నారు. శుక్రవారం నన్ను హెూటల్‌కు పిలిచారు.. ఆ తరువాత తుపాకీతో బెదిరించి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ విషయం ఎవరికైనా చెబితే నా కూతురికి కూడా హాని తలపెడతామని బెదిరించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ ఫిర్యాదు మేరకు రకాబ్‌గంజ్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 70(1) కింద కేసు నమోదు చేసుకున్నారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్టు అడిషనల్ ఏసీపీ తెలిపారు. కాగా పోలీసుల విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు ఇద్దరు బులంద్‌షహర్ ప్రాంతానికి చెందిన వారిగా తెలిసింది. హెూటల్‌లో సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను సేకరించారు. నిందితులను పట్టుకునేందుకు బులంద్‌షహర్‌కు పోలీసు బృందాలను పంపించారు.

# అంతరిక్షంలో 70వ పుట్టినరోజు



నాసా అత్యంత వయోవృద్ధ రోదసీ యాత్రికుడు డాన్ పెటిట్ తన 70వ పుట్టినరోజును వినూత్నంగా నిర్వహించుకున్నాడు. భూమికి దూరంగా, ఏకంగా అంతరిక్షంలో సోయుజ్ నౌకలో బర్త్ డే జరుపుకున్నాడు. ఇది నిజంగా ఒక అరుదైన సందర్భమని చెప్పవచ్చు. డాన్ పెటిట్ అంతరిక్షంలో 70వ పుట్టినరోజును తన సహచరులతో కలిసి నిర్వహించుకున్నాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 7 నెలలపాటు కొనసాగిన ఆయన మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, రష్యన్ కాస్మోనాట్‌లు అలెక్సీ ఓవ్చినిన్, ఇవాన్ వాగ్నర్‌తో కలిసి, ఆదివారం సోయుజ్ మీ-26 రోదసీ నౌకలో భూమికి తిరిగి వచ్చారు. నాసా ప్రకారం, ఈ మిషన్ 220 రోజులకు పైగా గడిచింది. ఈ సమయంలో డాన్, అతని సహచరులు భూమిని 3,520 సార్లు పరిభ్రమించి, 9.33 కోట్ల మైళ్ల దూరాన్ని ప్రయాణించారు. పెటిట్‌కి ఇది నాల్గవ అంతరిక్ష యాత్ర. తన 29 ఏళ్ల కెరీర్‌లో, అతను మొత్తం 18 నెలలకు పైగా అంతరిక్షంలో గడిపాడు. ఈ మధ్య కాలంలో, ఆయన సాహసపూరిత ప్రయాణం మరింత ప్రత్యేకంగా మారింది. 70వ పుట్టినరోజు వేడుక కూడా స్పెషల్ అని చెప్పవచ్చు. అంతరిక్ష నౌక నుంచి భూమి వైపు దూసుకుంటూ, కజకిస్తాన్‌లోని సుదూర ప్రాంతంలో సోయుజ్ మీ--26 క్యాప్సూల్ ల్యాండ్ అయ్యింది. ల్యాండింగ్ సమయంలో రోదసీ యాత్రికులు కాసేపు అలసినట్లు కనిపించారు. వారి ఆరోగ్యం సర్వసాధారణంగా ఉన్నట్లు నాసా వెల్లడించింది. ల్యాండింగ్ తర్వాత.. రోస్కాస్మోస్ స్పేస్ ఏజెన్సీ తెలిపిన వివరాల ప్రకారం, క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకున్నప్పుడు కాస్మోనాట్‌ల ఆరోగ్యం సర్వసాధారణంగా ఉంది. రెస్క్యూ బృందం వారిని ఒక టెంట్‌కు తీసుకెళ్లింది. అక్కడ చికిత్స చేసిన తర్వాత, డాన్ పెటిట్ కజకిస్తాన్‌లోని కరగండా నగరానికి విమానంలో ప్రయాణించారు. ఆ తర్వాత నాసా జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తిరిగి వెళ్లారు.

# కాల్పుల విరమణకు కట్టుబడని రష్యా

**- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ విమర్శ**



ఈస్టర్ సందర్భంగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన రష్యా .. ఆ మాటకు కట్టుబడి లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఈస్టర్ కాల్పుల విరమణను గౌరవిస్తున్నట్లు తప్పుడు వైఖరిని ఆ దేశం ప్రదర్శిస్తోంద న్నారు. ఎప్పటిలాగే తమపై దాడులు కొనసాగించిందని.. పదుల కొద్ది డ్రోన్, బాంబు దాడుల ఘటనలు నమోదయ్యా యని తెలిపారు. మరోవైపు.. ఉక్రెయిన్ బలగాలూ దాడులు కొనసాగించాయని రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌లోని అధికారులు ఆరోపించారు. దీనిపై జెలెన్‌స్కీ ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. తాత్కాలిక కాల్పుల విరమణను గౌరవిస్తున్నట్లు రష్యా సైన్యం చెబుతోంది. కానీ, యుద్ధక్షేత్రంలో పైచేయి సాధించే, మా దేశానికి నష్టం కలిగించే ఏ అవకాశాన్నీ వదులుకోవడం లేదు. 50కి పైగా బాంబు దాడులు, పదుల కొద్ది డ్రోన్ దాడులకు పాల్పడింది. ఉదయం 10 గంటల నుంచి తీవ్రత మరింత పెరిగింది. అయితే, వైమానిక దాడులకు సంబంధించి సైరన్లు మోగకపోవడం కాస్త ఉపశమనం కలిగించే అంశం. క్షేత్రస్థాయి పరిస్థితులు పరిశీలిస్తుంటే.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు తన సైన్యంపై పూర్తి నియంత్రణ లేదని.. లేదా, యుద్ధాన్ని ముగించే ఉద్దేశం ఆ దేశానికి లేదనేది స్పష్టమవుతోందని ట్వీట్లు చేశారు. కాల్పుల విరమణ షరతులకు పూర్తిగా కట్టుబడి ఉండాలని రష్యాను డిమాండ్ చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి 30 రోజుల పాటు కాల్పుల విరమణను పొడిగించాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు.

ఇదిలా ఉండగా.. రష్యా, ఉక్రెయిన్ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా ఆక్రమిత ప్రాంతాలపై మాస్కో నియంత్రణను గుర్తించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ శాంతి ప్రతిపాదన వల్ల రెండు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణ అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రూపొందించిన ఫ్రేమ్ వర్క్‌ను, ఉక్రెయిన్, ఐరోపా యంత్రాంగాలు ఇటీవల ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో పరిశీలించాయి. మరోవైపు.. కష్టమైనా చర్చలకు సిద్ధంగా ఉన్నామని రష్యా ప్రకటించింది.

# 48 గంటల్లోనే 92 మంది మృతి

**గాజాలో 51వేలకు చేరిన మృతుల సంఖ్య - లక్షా 16వేలకు పైగా ప్రజలు గాయాలు: గాజా ఆరోగ్యశాఖ అధికారుల ప్రకటన**


ఏడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధం వల్ల గాజాలో మరణాల సంఖ్య 51 వేలు దాటింది. లక్షా 16 వేలకు పైగా ప్రజలు గాయపడినట్లు గాజా ఆరోగ్యశాఖ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. గత 48 గంటల వ్యవధిలోనే ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 92 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్టు పేర్కొన్నారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది రెండు నెలల కాల్పుల విరమణ తర్వాత ఇజ్రాయెల్ తీవ్రమైన దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు.

**'హమాస్‌ను అంతం చేసే వరకు తమ దాడులు కొనసాగుతాయ్'**

కాల్పుల విరమణ ఒప్పందం కోసం సగం మంది బందీలను విడుదల చేయాలని తాజాగా ఇజ్రాయెల్ హమాస్‌ను కొరగా అందుకు హమాస్ నిరాకరించడంతో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు మండిపడ్డారు. గాజాలో యుద్ధం కొనసాగించడం తప్ప వేరే మార్గం లేదని, హమాస్‌ను అంతం చేసే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. హమాస్ కోరికలను ఇప్పుడు తాము అంగీకరిస్తే సైనికుల పోరాటాలకు ఫలితం ఉండదని తెలిపారు. ప్రాణాలకు తెగించి పోరాడిన సైనికులకు విలువ ఉండదని చెప్పారు.

**'బందీల విడుదలకు ఏం ప్లాన్ ఉంది'**

కానీ, ప్రధానమంత్రి నెతాన్యాహూపై బందీల కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిని విడిపించేందుకు ఆయన వద్ద ఎలాంటి ప్రణాళిక లేదని ఆరోపించారు. 59 మంది బందీలను విడిపించేందుకు ఆయన ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని కోరారు. నినాదాలు,



ప్రసంగాలతో నిజాన్ని దాచలేరని విమర్శించారు.

**అతడు ఎక్కడున్నాడో తెలియదన్న హమాస్**

మరోవైపు తమ అధీనంలో బందీగా ఉన్న అమెరికా ఇజ్రాయెల్ పౌరుడు ఎడాన్ అలెగ్జాండర్‌కు సంబంధించి హమాస్ కీలక ప్రకటన చేసింది. అలెగ్జాండర్ ఎక్కడున్నాడో, ఎలా ఉన్నాడో తమకు తెలియదని చెప్పింది. అతడికి కాపలాగా నియమించిన గార్డు చనిపోయి కనిపించాడని వివరించింది. 2023 అక్టోబర్ 7 న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేసి 250 మందిని బందీలుగా తీసుకెళ్లింది. కాల్పుల విరమణ ఒప్పందాల్లో భాగంగా బందీలలో కొందరిని ఇజ్రాయెల్‌కు హమాస్ ఇంతకుముందు అప్పగించింది. పలువురు వివిధ దాడుల్లో మరణించారు. హమాస్ వద్ద ఇంకా 59 మంది బందీలు ఉన్నట్టు తెలుస్తోంది.




# ట్రంప్ విధానాలపై అమెరికన్ల ఆగ్రహం

*అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌విధానాలపై ఆ దేశ ప్రజలు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఆయన పాలన జరుగుతున్న తీరుపై మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నగర వీధుల్లోకి వచ్చి ప్లకార్డులతో ట్రంప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యూయార్క్ లోని ప్రధాన గ్రంథాలయం వెలుపల జనం గుమిగూడి.. 'అమెరికాలో రాజులు ఎవరూ లేరు', 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి' అంటూ నినాదాలు చేశారు. తాత్కాలిక వలసదారులకున్న చట్టపరమైన నివాస హోదాను రద్దు చేయడం, వారిని బహిష్కరించడంపై ఆందోళనకారులు మండిపడ్డారు. "ఎలాంటి భయం లేదు.. వలసదారులకు స్వాగతం" అంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ట్రంప్ పాలన సాగుతోందన్నారు. ఆయన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే. ట్రంప్ పని తీరును నిరసిస్తూ ఇటీవల అమెరికా ప్రజలు దేశమంతటా ర్యాలీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. న్యూయార్క్ నుంచి అలస్కా వరకూ వీధుల్లో జనం పోటెత్తి 'హ్యాండ్సాఫ్' అంటూ నినదించారు. రిపబ్లికన్ల పాలన ప్రారంభమయ్యాక జరిగిన అతి పెద్ద నిరసనగా ఇది నిలిచింది. పౌర హక్కుల, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ సంస్థలు, న్యాయవాద సంఘాలు, సీనియర్ సిటిజెన్, ఎన్నికల సంస్కరణల సంఘాల ఆధ్వర్యంలో 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో చేపట్టిన ఈ 'హ్యాండ్సాఫ్' ఆందోళనలకు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది. అయితే.. శాంతియుతంగానే నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తాజాగా మరోసారి ట్రంప్ నకు వ్యతిరేకంగా నిరసనలు చేశారు.*

# కోట్లకొద్దీ డాలర్ల నగదు, బంగారు ఇటుకలు

**- భారతీయ యువకుడి వద్ద స్వాధీనం చేసుకున్న అధికారులు**

**- జాంబియా విమానాశ్రయంలో ఘటన**



*ఒక 27 ఏళ్ల భారతీయుడి దగ్గర్నుంచి కోట్ల కొలదీ డాలర్ల డబ్బు కట్టలు, చిన్న సైజు బంగారు ఇటుకలు బయల్పడ్డాయి. జాంబియా దేశ రాజధాని అయిన లుసాకా ఎయిర్ పోర్ట్‌లో ఈ కళ్లు చెదిరే సంపద బయటపడింది. స్థానిక కెన్నెత్ కౌండా అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం నిర్వహించిన తనిఖీల్లో సదరు భారతీయ యువకుడి దగ్గర్నుంచి పెద్ద మొత్తంలో నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. జాంబియా దేశంలోని ప్రధాన విమానాశ్రయం అయిన లుసాకా ఎయిర్ పోర్ట్ ద్వారా రెండు మిలియన్ డాలర్లకు పైగా (రూ. 17,07,74,505) నగదు, 500,000 డాలర్ల విలువైన బంగారాన్ని అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించిన భారతీయుడిని అరెస్టు చేసినట్లు జాంబియన్ కస్టమ్స్ అధికారులు శనివారం తెలిపారు.*

*27 ఏళ్ల వ్యక్తి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌కు వెళుతుండగా, స్థానిక కెన్నెత్ కౌండా అంతర్జాతీయ విమానాశ్రయంలో మల్టీ ఏజెన్సీ టీం అతని ప్రయత్నాన్ని అడ్డుకున్నట్లు జాంబియా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషన్ (డీఈసీ) తెలిపింది. అతని వద్ద ఉన్న 2,320,000 డాలర్ల నగదు, 500,000 డాలర్ల విలువైన ఏడు బంగారం దిమ్మలను స్వాధీనం చేసుకున్నట్లు ఏజెన్సీ ఆ ప్రకటనలో వెల్లడించింది. జాంబియా మీడియా షేర్ చేసిన సదరు చిత్రాల్లో రబ్బరు బ్యాండ్‌లతో వంద డాలర్ల నోట్లు.. కట్టకు వంద చొప్పున కట్టలుగా ఉన్నాయి. డబ్బును ఒక నల్ల సంచిలో ప్యాక్ చేసి, ఆపై పెద్ద పాలీప్రొఫైలిన్ సూట్‌కేస్‌లో ఉంచారు. ఈ విషయంపై దర్యాప్తు కొనసాగుతోందని డీఈసీ పేర్కొంది. చట్టం ఈ వ్యవహారాన్ని త్వరలోనే నిగ్గుతేలుస్తుందని చెప్పింది.*

## సూర్యకుమార్ విధ్వంసం..

# సీఎస్కేపై ముంబై ఘన విజయం!



ఐపీఎల్-2025లో సీఎస్కేతో తాజాగా జరిగిన మ్యాచులో ముంబై ఇండియన్స్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఘన విజయాన్ని అందుకుంది. 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విజయంలో రోహిత్ శర్మ (45 బంతుల్లో 76: 4 ఫోర్లు, 6 సిక్సులు), 226 స్ట్రైక్ రేటుతో సూర్య కుమార్ యాదవ్ (30 బంతుల్లో 68: 6 ఫోర్లు, 5 సిక్సులు) కీలకంగా వ్యవహరించారు. ముఖ్యంగా సూర్యకుమార్ అద్భుతంగా సిక్స్ బాది మ్యాచును ముగించాడు. కాగా, ముంబయికిది నాలుగో విజయం కాగా, చెన్నైకిది ఆరో ఓటమి

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (53), శివమ్ దూబే (50) అర్ధ శతకాలతో రాణించారు. ఆయుష్ మాత్రే (32), షేక్ రషీద్ (19), ఓవర్టన్ (4) పరుగులు చేశారు. కెప్టెన్ ధోనీ (4), రచిన్ రవీంద్ర (5) నిరాశపరిచారు. ముంబయి బౌలర్లలో బుమ్రా రెండు, దీపక్ చాహర్, అశ్వనీ కుమార్, శాంట్నర్ తలో వికెట్ దక్కించుకున్నారు.

కొత్త కుర్రాడు అదుర్స్..

గాయం కారణంగా రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్‌కు దూరమైన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో బరిలోకి దిగిన 17 ఏళ్ల ఆయూష్ మాత్రే.. తన అరంగేట్ర మ్యాచులోనే భారీ షాట్లతో అలరించాడు. రెండు సిక్సులు, నాలుగు ఫోర్లు బాది 32 పరుగుల చేశాడు. ఈ క్రమంలోనే చాహర్ బౌలింగ్‌లో శాంట్నర్ చేతికి చిక్కి పెవిలియన్ చేరాడు.

ఆ ఇద్దరు కలిసి..

జడేజా, శివమ్ దూబే కలిసి ఇన్నింగ్స్‌ను చక్కగా నిర్మించారు. దూబే 30 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. వీరిద్దరు సిక్సులు, ఫోర్లతో చెలరేగారు. కానీ బుమ్రా వీరిద్దరిని విడదీశాడు. దూబే ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ ధోనీ కూడా నిరాశపరిచాడు. చివరి బంతి వరకు జడేజా క్రీడులో ఉండి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

# వీళ్లు ఆడడానికి కాదు వచ్చింది.. హాలిడే కోసమే: సెహ్వాగ్

భారత్‌తో పాటు చాలా మంది విదేశీ ఆటగాళ్లు ఐపీఎల్ 2025లో పాల్గొంటున్నారు. ప్రపంచ స్టార్ ఆటగాళ్లతో నిర్వహిస్తున్న ఈ లీగ్ లో దాదాపు సగం మ్యాచ్‌లు జరిగాయి. చాలా మంది విదేశీ ఆటగాళ్లు తమ జట్ల తరపున బాగా రాణిస్తున్నారు. అయితే చాలా మంది ఆటగాళ్లు నిరాశపరుసుతున్నారు. కొంత మంది విదేశీ ఆటగాళ్లు తమ సెలవులను ఆస్వాదించడానికే ఐపీఎల్ ఆడుతున్నారని భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. ఆర్సీబీ ఆటగాళ్లు లియామ్ లివింగ్‌స్టోన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లను మందలించాడు.

**తన కోపాన్ని బయటపెట్టిన వీరేంద్ర సెహ్వాగ్**

ఐపీఎల్ 2025 సందర్భంగా క్రిక్‌బజ్‌లో వీరేంద్ర సెహ్వాగ్ మాట్లాడుతూ.. మ్యాక్స్‌వెల్ , లివింగ్‌స్టోన్ ల ఆకలి తీరిపోయిందని తాను భావిస్తున్నానన్నారు. "వాళ్లు ఇక్కడికి సెలవులు ఆస్వాదించేందుకే వస్తారు. వాళ్లు వస్తారు, ఆనందించి వెళ్లిపోతారు. జట్టు కోసం పోరాడాలనే కోరిక కనిపించడం లేదు. నేను చాలా మంది మాజీ ఆటగాళ్లతో సమయం గడిపాను. కానీ కేవలం ఒక్కరిద్దరి ఆటగాళ్ల ఆట మాత్రమే నాకు అర్థమయ్యేలా చేసి. జట్టు కోసం ఏదైనా చేయాలనే తపన కనిపించడం లేదు." అని సెహ్వాగ్ అన్నాడు.

**ఆ ఇద్దరి ఆటగాళ్ల ప్రదర్శన ఎలా ఉంది?**

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఇప్పటివరకు పంజాబ్ కింగ్స్ పెద్దగా ఏమీ చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మ్యాక్సీ తన బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్ తో కూడా నిరాశపరిచాడు. బ్యాటింగ్‌లో 6 మ్యాచ్‌ల్లో 8.20 సగటుతో 41 పరుగులు చేశాడు. ఈ సమయంలో మ్యాక్సీ స్ట్రైక్ రేట్ కూడా 100 మాత్రమే ఉంది. మరోవైపు, లియామ్ లివింగ్‌స్టోన్ కూడా ఆర్సీబీ తరపున బాగా రాణించలేకపోయాడు. ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో, అతను 1 అర్ధ సెంచరీ సహాయంతో 87 పరుగులు చేశాడు.

**ఫ్రాంచైజీ నమ్మకాన్ని నిలబెట్టుకోలేదు..**





ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ గ్లెన్ మాక్స్‌వెల్‌ను వేలం వేసింది. పంజాబ్ మాక్సీని రూ.4.2 కోట్లకు వేలంలో కొనుగోలు చేయడం ద్వారా తమ జట్టులో భాగం చేసుకోగా, ఆర్సీబీ లియామ్ లివింగ్‌స్టోన్‌పై రూ.8.75 కోట్లు ఖర్చు చేసింది.



## చరిత్ర సృష్టించిన కోహ్లీ ..

# పంజాబ్‌పై ఆర్సీబీ ఘన విజయం

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా తాజాగా (ఏప్రిల్ 20) పంజాబ్ కింగ్స్ వర్సెస్ ఆర్సీబీ జరిగిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచులో సింహంలా గర్జించిన విరాట్ (73: 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్).. ఓ అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు.

ఐపీఎల్ చరిత్రలో అత్యధిక హాఫ్ సెంచరీలు బాదిన క్రికెటర్ గా నిలిచాడు. ఇప్పటి వరకు డేవిడ్ వార్నర్ (66)తో సమంగా ఉన్న విరాట్.. తాజా మ్యాచులో పంజాబ్ పై అర్ధ శతకం బాది, వార్నర్ ను అధిగమించాడు. తన ఖాతాలో 67 హాఫ్ సెంచరీలను వేసుకున్నాడు. ఈ జాబితాలో శిఖర్ ధావన్ (53), రోహిత్ శర్మ (45), కేఎల్ రాహుల్ (43) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

టీ20ల్లో అత్యధిక హాఫ్ సెంచరీలు

టీ20 క్రికెట్ లో అత్యధిక హాఫ్ సెంచరీలు బాదిన క్రికెట్ గా డేవిడ్ వార్నర్ 116తో టాప్ స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత క్రిస్ గేల్ (110) తో సమంగా నిలిచాడు కోహ్లీ. ఆ తర్వాతి స్థానాల్లో బాబర్ అజామ్ (101), జాస్ బట్లర్ (94) ఉన్నారు.

ఆర్సీబీ ఘన విజయం

ఈ మ్యాచులో పంజాబ్ కింగ్స్ పై ఆర్సీబీ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 159 రన్స్ చేసింది. దేవ్‌దత్ పడిక్కల్ (61: 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు), విరాట్ కోహ్లీ (73: 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలతో మెరిశారు. అంతకుముందు పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. కాగా, ఆర్సీబీకి ఇది ఐదో విజయం కాగా, ఎనిమిది మ్యాచ్‌ల్లో పంజాబ్‌కు ఇది మూడో ఓటమి.





బ్లో అప్





# త్వరలో 'కింగ్‌డమ్' నుంచి ఫస్ట్ సింగిల్ సాంగ్..

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కింగ్‌డమ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

ఇక ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా ఓ సాలిడ్ అప్డేట్ అయితే ఇచ్చారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ సాంగ్‌ను త్వరలోనే రిలీజ్ చేసేందుకు వారు సిద్ధమవుతున్నారట. ఈ చిత్ర ఫస్ట్ సింగిల్ సాంగ్ అనౌన్స్‌మెంట్‌తో పాటు పాటను కూడా ఈ వారంలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ పేర్కొన్నారు.

దీంతో ఈ సినిమా నుంచి రాబోయే ఫస్ట్ సింగిల్ సాంగ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తుండగా అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యున్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని మే 20న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.




# 'డ్రాగన్' కోసం మంగళూరుకు ఎన్టీఆర్ !

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం తన కెరీర్‌లో 31వ ప్రాజెక్టును దర్శకుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాను పూర్తి మాస్ యాక్షన్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిన ఈ సినిమాలో ఎన్టీఆర్ ఏప్రిల్ 22 నుంచి జాయిన్ అవుతున్నాడు. ఇప్పటికే ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా చేశారు.

అయితే, తాజాగా ఈ చిత్ర షూటింగ్‌లో పాల్గొనేందుకు ఎన్టీఆర్ తన ప్రయాణం మొదలుపెట్టాడు. 'డ్రాగన్' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా షూట్‌లో పాల్గొనేందుకు ఎన్టీఆర్ మంగళూరుకు పయనమయ్యాడు.

ఈ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తనదైన మార్క్ మూవీగా తెరకెక్కిస్తూ సెన్సేషనల్ రికార్డు క్రియేట్ చేసేందుకు రెడీ అవుతున్నాడు.

ఇక ఈ సినిమాలో రుక్మిణి వాసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ మూవీ రూపొందిస్తున్నారు.






# 'కూలీ' కోసం డబ్బింగ్ స్టార్ట్ చేసిన శ్రుతి హాసన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కూలీ' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి ఎప్పుడు ఎలాంటి అప్డేట్ వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.
కాగా, ఈ సినిమాలో అందాల భామ శ్రుతి హాసన్ ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఆమె తాజాగా ఈ సినిమా కోసం డబ్బింగ్ పనులు స్టార్ట్ చేసినట్లు తెలిపింది. దీనికి సంబంధించి ఓ ఫోటోను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో ఈ ఫోటోను అభిమానులు నెట్టింట వైరల్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ఆమె పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది.
ఈ సినిమాలో ఉపేంద్ర, అక్కినేని నాగార్జున తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.



# ఆంటీ పాత్రలే బెస్ట్!

సీనియర్ హీరోయిన్ సిమ్రాన్ ప్రస్తుతం తాను చేయబోయే సినిమాల పై, తానూ కనిపించే పాత్రల పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తాజాగా ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సిమ్రాన్ స్టేజ్‌పై మాట్లాడుతూ.. 'కొన్నిరోజుల క్రితం నాకు బాగా తెలిసిన తోటి నటికి ఓ మెసేజ్ పంపించాను. ఆమె నటించిన ఓ సినిమాని ఉద్దేశించి అందులో రాసుకొచ్చాను. ఆ సినిమాలో ఆమె పాత్ర చాలా బాగుందని.. ఆ రోల్ చూసి ఆశ్చర్యపోయానని మెసేజ్ పంపాను. దానికి ఆమె వెంటనే స్పందించింది. ఆంటీ రోల్స్‌లో నటించడం కంటే ఇది ఎంతో ఉత్తమం అంటూ నాకు సమాధానంగా ఆమె మెసేజ్ పంపింది' అని సిమ్రాన్ తెలిపింది.

సిమ్రాన్ ఇంకా మాట్లాడుతూ.. 'నిజం చెప్పాలంటే ఆమె పంపిన మెసేజ్ నన్ను ఒకింత షాక్‌కు గురి చేసింది. ఆమె ఎంతో చులకనగా మాట్లాడినట్లు అనిపించింది. ఈ వేదికగా ఆమెకు నేను చెప్పేది ఒక్కటే. పనికిమాలిన డబ్బా రోల్స్‌లో నటించడం కంటే, ఆంటీ లేదా అమ్మ పాత్రలు పోషించడం ఎంతో ఉత్తమం. ఏ వర్క్ చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి' అంటూ సిమ్రాన్ తెలిపింది. ఇటీవల విడుదలైన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో సిమ్రన్ అతిథి పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించారు.

# వ్యసనాల నుంచి యువతను రక్షిద్దాం!





మెగాస్టార్ చిరంజీవి తాజాగా హైదరాబాద్‌లోని టీవర్క్స్‌లో జరిగిన నోటి క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ ఇంకా మాట్లాడుతూ.. 'డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం అందరం చేయిచేయీ కలుపుదాం. డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వంతోపాటు ప్రజలు కూడా శ్రమించాలి. అప్పుడే సమాజం బాగుపడుతుంది.

అన్నిటికి కించే వ్యసనాలకు బానిసలై తమ కలలను దూరం చేసుకుంటున్న యువతను రక్షిద్దాం' అని మెగాస్టార్ చిరంజీవి చెప్పుకొచ్చారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట కాంబినేషన్ లో "విశ్వంభర" సినిమా రాబోతుంది. అలాగే మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఇక ఈ సినిమా 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్లు దర్శకుడు అనిల్ రావిపూడి ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడు. మొత్తానికి మెగాస్టార్ ఇటు సినిమాలతోనూ ఫుల్ బిజీగా ఉన్నాడు.